HOTEL AMBASSADOR,
[2nd line Arundelpet], GUNTUR-2.
Catering, Boarding and Lodging
★
హోటల్ ఎంబాసడర్,
[అరండలుపేట, 2వ లైను], గుంటూరు-2.
కాఫీ భోజన విశ్రాంతి భవనము

Regd No M 8

వంపటం 48 నంచికి 353

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

THE ANDHRA PATRIKA - MADRAS

గురువారం 29-3-1962 ★ 6 పుటలు 7 నయాపైసలు

నవనవము ప్రపంచగుర్తింపు
లలిత బత్తీలు
N.K. SUBBIAH SETTY & SONS
KOKILA BUILDING ..... BANGALORE-2.

సిరియాలో సైనిక విప్లవం: అధికారం పూర్తిగా సేనాధిపతులకై వసం

అధ్యక్షుడు, మంత్రివర్గం రాజీనామా
పార్లమెంటు, రాజ్యాంగసభ రద్దు

ప్రభుత్వం అవినీతికి పాల్పడి సామ్రాజ్యవాదులతో కలుస్తున్నందున చర్య గైకొన్నట్లు వెల్లడి

ఈజిప్టు, ఇరాక్‌లతో కలసి విశాల అరబ్ సమైక్యత సాధించడమే తమ లక్ష్యమని వివరణ

నికోసియా మార్చి 28:

సిరియాలో ప్రభుత్వం రాజీనామా చేసిందని, పరిపాలనాధికారాన్ని పూర్తిగా సేనాపతులు వశం చేసుకున్నారని ఈ ఉదయం డమాస్కస్ రేడియో ప్రకటన వల్ల తెలిసింది.

ఏవిధమైన రక్తపాతం లేకుండా ఈ ఉదయం సేనాధికార్లు ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకున్నట్లు కన్పిస్తున్నది.

అధ్యక్షుడు నోజీకుద్దీ, "అనారోగ్య కారణాలవల్ల" రాజీనామా చేశారని, విప్లవకర్తలను నెరవేర్చకపోయినందున పార్లమెంటును రద్దు చేయితమైందని, మంత్రివర్గం రాజీనామాను సేనాధిపతులు ఆమోదించారని డమాస్కస్ రేడియో వరుసగా అనేక ప్రకటనలు ప్రసారంచేసింది.

రాజ్యాంగ పరిషత్తునుకూడా పేర్కొన్న పక్షంలో రద్దు చేసివేసినట్లు, అన్ని విదేశీ రాయబారులను బుండ్ చేసినట్లు లండన్‌లో వినిపించిన డమాస్కస్ రేడియో ప్రసారంవల్ల తెలిసింది.

సిరియా అధ్యక్షుడు, మంత్రులు రాజీనామా చేయగా ప్రభుత్వం సైనికాధికార్ల వశమైనట్లు నికోసియాలోని సిరియా రాయబారి కార్యాలయోద్యోగి ధృవపరచారు. ప్రభుత్వానికి పేరాయకులకు ఏదో విభేదాలున్నట్లు కన్పిస్తోంది అంతకుమించి ఏమీ తెలియదు అని ఆయన అన్నారు.

మత పరిహర్తలు, రేపులు, విమానాశ్రయాలు మూసివేయబడినాయి ప్రజలు ప్రశాంతంగా ఉండి, తమ దైనందినకార్యకలాపాలు నిర్వర్తించుకోవాలని సైన్యం విజ్ఞప్తి చేసింది.

పార్లమెంటు తన కార్యక్రమం పక్షమంగా నిర్వర్తించక, సభ్యులు కేవలం స్వార్థప్రయోజనాలసాధనకై తంటాలు పడుతున్నందున జాతిని నిర్దుచేసివేసినట్లు డమాస్కస్ రేడియో ప్రకటించినట్లు కైరో వార్తల్లో తెలిసింది.

అంతేగాక ప్రభుత్వం అవినీతికి పాల్పడి సామ్రాజ్యవాదులతో సహకరిస్తున్నందున, అధికారాన్ని హస్తగతం చేసుకోవలసివచ్చిందనీ, ప్రభుత్వపేరాయకులందరిని విచారించడం జరుగుతుందనికూడా సైన్యం ప్రకటించింది.

ప్రజాభీష్టాన్ని పెరవేర్చడానికి 1961 సెప్టెంబరు 28వ సైన్యం విప్లవం ద్వారా సాధించిన ఘనకార్యాలను, స్వాతంత్ర్యాన్ని, దేశభద్రత, సుస్థిరతను కాపాడటానికి అధికారాన్ని కైవసం చేసుకొన్నట్లు సైన్యం పేర్కొనడించింది.

శాంతిభద్రతలను కాపాడగోటే మే ప్రయత్నిస్తానని వారి క్షేమ్యంగా అణచివేస్తామని హెచ్చరించింది.

కొత్త ప్రభుత్వ లక్ష్యం

అరబ్ రాజ్యాలతో ముఖ్యముగా ఈజిప్టు ఇరాక్‌లతో కలసి విశాల అరబ్ సమైక్యత సాధించడమే తమ లక్ష్యమని సైనిక ప్రభుత్వం ప్రకటించింది.

భారత్-అమెరికాల మధ్య కొత్త జరిగిన 256.8 కోట్ల రూపాయల సహాయ ఒడంబడికమీద ఈనెల 26వ తేదీన న్యూఢిల్లీలో అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రేత్, భారత ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ కె. ఎల్. రూపా సంతకాలు చేస్తున్నప్పటి చిత్రం.

రాయలసీమక్షామం శాశ్వతనివారణకు 7 కోట్ల పథకం

ఆర్థికమంత్రి వెల్లడి: కేంద్రం సహాయంచేస్తుందని ఆశ

నాగార్జునసాగర్ వల్ల చిన్న ప్రాజక్టులకు అంతరాయం కలుగుతున్న సూచన

(ఆంధ్రప్రభ తేక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 28:

కేంద్ర ప్రభుత్వ సంప్రదింపులతో రాయలసీమలో శాశ్వత క్షామ నివారణకు బావుల త్రవ్వకము, భూసార రక్షణ, ఇత్యాది కార్యక్రమాలకు రు 7 కోట్ల 25 లక్షల రూపాయల పథకము తయారు చేయబడిందనీ, దీనికి కేంద్రమునుంచి ధనము లభించగలదని ఆశిస్తున్నామనీ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ శాసనసభలో బడ్జెట్‌పై చర్చకు సమాధానముగా చెప్పారు.

ఆర్థికమంత్రి గంటసేపు మాట్లాడారు. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

కోత తీర్మానాలన్నీ వీగిపోయాయి. రు 57 74,18 800 లబడ్జెటు ప్రతిపాదనలను సభవారు మంజూరు చేశారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చర్చకు సమాధానము చెప్పుతూ ఇల్లా అన్నారు: "బడ్జెట్‌పై చర్చలో సుమారు 70 మంది పాల్గొన్నారు. పెద్ద బడ్జెటు చర్చలోకూడా ఇంతమంది ఇదివరకు పాల్గొనలేదు. కొత్తవారుకూడా మంది ఇందులో పాల్గొన్నారు. అన్ని సూచనలకు సమాధానము చెప్పడము కష్టము. చాలామంది స్థానికముగా వుండి ఒకరాస్తా, రెండో విద్యుచ్ఛక్తి, పాకశాలగూర్చి చెప్పారు. పెద్ద బడ్జెటు ప్రతిపాదనలు జాబితాలో వస్తాయి. అప్పుడు ప్రతిపద్దుపై చాలా విపులమైన చర్చ జరుగుతుంది. వివరంగా పాకల్పంగా సమాధానము చెప్పే స్థితిలో వుండుతాను.

ఇప్పుడు సభ్యులు చెప్పిన ప్రధాన విషయాలకు చెపుతాను. మన ఆర్థిక పరిస్థితులను తేట తెల్లముగా, వుండే కష్ట నిష్టూరాలన్నీ అదిలోనే వివరించాను. మనము జాగ్రత్తగా పరిస్థితులు ఆర్థిక స్థితిని గూర్చి కలిసి ఆలోచించకపోతే ప్రణాళికా బద్ధమైన ప్రగతి కుంటుపడుతుంది. రెండో ప్రణాళికలో మనము రు 189 కోట్లు వ్యయం చేశాము. అనుకున్నదానికంటే 14 కోట్లు అధికముగా ఖర్చు చేశాము ఇందులో వచ్చిన అభ్యుదయము చెప్పుకోతగినది.

మన ఆర్థిక స్థితిని గూర్చి కేంద్ర ప్రభుత్వము వారు హెచ్చరిస్తూవచ్చారు. మనము సమాధానము ఇచ్చుకున్నాము కేంద్రం మన ఓవరు డ్రాఫ్టును తిట్టకోవడానికి 4% వడ్డీ చొప్పున కోట్లు 8% వడ్డీ చొప్పున కోట్లు ఋణము ఇచ్చినందున లోటు తగ్గించుకున్నాము మన అభ్యుదయం, ప్రభుత్వము చేసిన విజ్ఞప్తిని మన్నించి తృతీయ ఆర్థిక సంఘము వారు తమ సహాయము చేసినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాము. కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన అప్పుకు కృతజ్ఞత తెలుపుతున్నాము.

'మూడో ప్రణాళికలో 306 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలంటే కచ్చేలాలు గోర్లలో 45 కోట్లు సమకూర్చుకోవాలి. ముందుముందు జాల్లో దాన్ని విధంగా సమకూర్చుకోవాలో ఆలోచించుకోవలసి వుంటుంది.

'మీకు అందజేసిన ప్రణాళికలో ఆహార ధాన్యాలు, నీటివనరులు ఇత్యాది విషయాలలో తగినంత ప్రగతిని సాధించాము. రెండో ప్రణాళికలో వ్యవసాయ ఉత్పత్తి 70 లక్షల టన్నులు అవుతుందన్నాము. మూడవ ప్రణాళికాంతమునకు 94 లక్షల టన్నులకు అది పెరుగుతుందని ఆశిస్తున్నాము.

మన వద్ద ప్రధానముగా వ్యవసాయక రాష్ట్రము నీటివనరులకు మనము కేటాయించిన మొత్తాలు హెచ్చు. నాగార్జున సాగర్ ప్రాజక్టుకు మూడవ ప్రణాళికలో 50 కోట్లు కేటాయించాము. చిన్న నీటి వనరులు గాక సుమారు 76 కోట్లు పెద్ద వాటికి కేటాయించుకుంటున్నాము. 45-46 కోట్లు నాగార్జున సాగర్‌కే అవుతోంది. రాష్ట్ర రంగములో ఇది వున్నందువల్ల మిగతా పథకాలకు దెబ్బ తగులుతోందని చెప్పినా అది రాష్ట్ర రంగములోనే వున్నది. అంతవరకు మిగతా ప్రాజక్టులకు ఇబ్బందిగా వున్నది.

'ఏమీ అభ్యుదయము సాధించలేదని శ్రీ వెంకటేశ్వర్లు చెప్పింది సరికాదు. మనకు పరిశ్రమలు చాలా తక్కువగా వున్నాయి. ప్రయివేటు ఆసామీలు ముందుకు రాలేదు. ఈ విషయాలు చాలా సార్లు చర్చించుకున్నాము. జాతీయాభివృద్ధి మండలిలో మన ముఖ్యమంత్రిగారు చెపుతూ వచ్చారు. అందువల్లనే కొంత అభివృద్ధిని మనము సాధించగలిగినట్లు సాక్ష్యాధారాలు కనిపిస్తూనే వున్నాయి

'నాగార్జున సాగర్, తుంగభద్రపై వచ్చించేదానికి వెంటనే ఫలితాలురావు. ఇంతవరకు 42 కోట్లు నాగార్జున సాగర్‌పై పెట్టాము. పరిశ్రమలపై అవ్యయం పెడితే వెంటనే గిట్టుబాటు కనిపిస్తుంది. నీటి వనరుల క్రింద పెట్టుబడి హెచ్చు. గిట్టుబాటు వెంటనే కనిపించగు.

పారిశ్రామికాభివృద్ధి

పరిశ్రమాభివృద్ధికై తేనేమి రాష్ట్రాభివృద్ధికై తేనేమి, అది వివరముగా చెప్పదలచుకున్నాను. ప్రాగా టూల్స్ కార్పొరేషన్‌ను కేంద్రము తీసుకున్నది 38 లక్షల అభివృద్ధి జరుగుతోంది ఇంకా రు 128 లక్షలు పెట్టుబడి పెట్టనున్నారు మన ఆందోళనవల్ల భారీ విద్యుచ్ఛక్తి పరికరాల కర్మాగారము వస్తోంది భవనాలు, రాష్ట్రాల నిర్మాణం జరుగుతోంది. ద్రుక్క ఇనుము కర్మాగారము లక్షటన్నులది కొత్త గూడెము దగ్గర పెట్టడానికి అవకాశమున్నది. లోకోమోటివ్ స్టేషన్ ప్లాంట్ వస్తోంది. కొత్తగూడెంలోనే డెటోనేటర్లు, కట్టుమందులు మున్నగు పరిశ్రమలు వస్తున్నాయి. సహకార పద్ధతిపై చక్కెర కర్మాగారాలు వస్తున్నాయి.

(రెండవ పేజీ చూడుడు)

శాసనసభలో బడ్జెట్‌పై చర్చ ముగింపుకు ఆక్షేపణ

శాసనసభ హక్కులకు భంగకరమని శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 28:

బడ్జెట్‌పై శాసనసభలో చర్చ ఇంకా జరుగుతూ వుండగనే ఆర్థికమంత్రి ఎగువసభలో చర్చను ముగించి సమాధానము కూడా ఇవ్వడము శాసనసభ హక్కులకు భంగకరమని అలాంటి సంఘటనలు మున్ముందు జరుగకుండా సభాపతి "రూలింగ్" ఇవ్వాలనీ శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు శాసనసభలో అభ్యర్థించారు.

ఈ అంశము లేపు ఆలోచిస్తామని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

నేడు బడ్జెట్‌పై ఆఖరు రోజు చర్చకు శాసనసభ సమావేశమైనప్పుడు శ్రీ విశ్వనాథము గారు లేచి ఇలా అన్నారు.

ఆర్థికమంత్రి ఎగువ సభలో జరిగిన బడ్జెటుపై చర్చకు సమాధానము ఇచ్చారనట్లు పత్రికలలో వచ్చింది. ఇది చాలా తీవ్రమైనవిషయం, ఆర్థికవ్యవహారాలకు సంబంధించిన శాసనసభ హక్కులను ఇది త్రోసిరాజనడమే కాగలదు.

శాసనసభలో బడ్జెట్‌పై ఇంకా చర్చ జరుగుతూ వుండగానే, ఎగువ సభలో చర్చ ముగించడము ఆర్థికమంత్రి జవాబు కూడా ఇవ్వడము సమంజసము కాదు ఇది శాసనసభ హక్కులకు భంగకరము దీనిపైతమ అభిప్రాయాన్ని ఇవ్వాలి మున్ముందు ఇల్లా జరుగకుండా చూడాలని కోరుతున్నాను!

దానిపై సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ విషయం ఆర్థిక మంత్రి గమనించాలనీ, విషయం లేపు ఆలోచించుచున్నాను అన్నారు

న్యూగినీకి కొత్త దశాలు

హాలెండు హెచ్చరిక

హేగ్, మార్చి 28: ఇండోనీషియనులు దాడి చెయ్యగలమని బెదరిస్తున్నందున వారినుంచి డచ్ న్యూగినీని రక్షించేందుకై అత్యవసరంగా యుద్ధనౌకలు, సైన్యాలు పంపుతున్నట్లు ప్రధాని జాన్ డీక్వే నిన్న పార్లమెంటులో వెల్లడించారు

ఇండోనీషియా చెరింపుల వల్ల హాలెండ్ ఆత్మరక్షణకు కనీస చర్యలు తీసుకొనవలసి వచ్చిందంటూ ప్రస్తుత పరిస్థితులలో కూడా ఇండోనీషియాతో కలసి ఉభయులను అంగీకారయోగ్యమైన పరిష్కారమార్గం సాధించ వీలవుతుందనే ఆశాభావాన్ని వ్యక్త పరిచారు

ఇండోనీషియా విదేశాంగశాఖ కార్యాలయ ప్రతినిధి నిన్న జకార్తాలో విలేఖరులతో గోష్ఠిజరుపుతూ హాలెండు ఇండోనీషియాలమధ్య తిరిగి సంభాషణలు జరగాలిఅంటే పశ్చిమ న్యూగినీపై ఇండోనీషియా పరిపాలనాధికారాన్ని హాలెండు ముందు గుర్తించడం అవసరమన్నారు ఇందుకు హేగ్ అంగీకరించకపోవడంవల్లనే వాషింగ్టన్ చర్చలు విఫలమైనవట.

న్యూగినీకి అదనపుదళాలు పంపడం గురించి హాలెండు ఐక్యరాజ్యసమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శికి తెలియపరచింది అమెరికాతో సంప్రదింపులు జరుపుతున్నదికూడ

ఏప్రిల్ 1 వరకు శాసనసభ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు సలహా సంఘం నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం ఏప్రిల్ 1 వరకు జరుగుతాయి

మిగిలిన రోజులకు ఈ క్రింది శాసనసభా సమావేశ కార్యక్రమం నిర్ణయమైనట్లు సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

మార్చి 30 శేదీ ఉదయం జాబితాలు 'ధనస్వీకరణ' బిల్లుల పరిశీలన జరుగుతుంది. ఇందులో కౌన్సిలర్ బడ్జెట్‌ను కొంత మొత్తమునకు, అనుబంధ పద్దులకు, అదనపు గ్రాంటులకు సంబంధించిన బిల్లులు వున్నాయి

30 శేదీ సాయంత్రము 31 ఉదయం సభవారు జిల్లా మునిసిపాలిటీల (సవరణ) చట్టమును, పొగాకు వాహనాల (సవరణ) చట్టమును; 31 సాయంత్రము కాలువారీ (సవరణ) చట్టమును, ఏప్రిల్ 1వ గ్రామ పంచాయతీల బిల్లును పరిశీలిస్తారు.

గవర్నరు పర్యటన

హైదరాబాదు, మార్చి 28 గవర్నరు, శ్రీమతి లలితాపచార్ నిన్న కొరుగూడెం జిల్లా విశాఖపట్నం వెళ్లారు.

కేంద్ర ఉద్యోగుల కరవుభత్యం పెంపు

త్వరలో ప్రభుత్వ నిర్ణయం ప్రకటిత మౌతుందని మంత్రి శ్రీమతి సిన్హా హామీ

న్యూఢిల్లీ, మార్చి 28:

కేంద్రప్రభుత్వ సిబ్బంది కరవుభత్యం హెచ్చింపు విషయమై ప్రభుత్వం త్వరలోనే తన నిర్ణయం ప్రకటిస్తుందని ఆర్థిక శాఖ ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరిసిన్హా నేడు రాజ్యసభలో శ్రీ యం. పి భార్గవకు తెలియజేశారు. ప్రతివర్గానికి ఇస్తున్న రేటు అలాగే ఉండేనా, లభించే మొత్తం పెరగగల దని సూచించారు.

నిన్న జరిగిన ఉద్యోగుల సమావేశంలో కేంద్ర పునరావాసశాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా మాట్లాడుతూ కరవుభత్యం హెచ్చింపు విషయంలో ప్రభుత్వం తన హామీ నిలబెడుతుందని చెప్పారు. "ద్వితీయ వేతనసంఘం నివేదికను అవార్డుగా పరిగణించగలదన్న అర్థం ఇందువల్ల కలుగుతోంది" అని ఉద్యోగులు భావిస్తున్నారు వెనుకనుంచి లెక్కగట్టి ఈ హెచ్చింపును ఇవ్వాలని, జీవన వ్యయం పెరుగుదలకు సమంగా ఈ హెచ్చింపు జరగాలని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు. ధరల పెరుగుదల నిరోధించ లేకపోయినందుకు ఆందోళన వెలిబుచ్చారు.

భారత్ అమెరికాలు రెండూ ప్రక్కప్రక్కన పారే నదులు

ప్రవాహ పరిమాణంలో తేడాఉన్నాగమ్యం ఒక్కటేనని రాయబారి గాల్‌బ్రేత్ వివరణ

న్యూయార్క్, మార్చి 27: అమెరికా, భారతదేశాలు రెండూ ఒకదాని ప్రక్కన ఒకటిగా ప్రవహించే రెండు నదులనీ, యీనదులలోని నీటిమట్టంలో మార్పులు వస్తాయేమోగాని నీటి దిక్కులోను లక్ష్యాలోను తేడారాదని భారత్‌లో అమెరికా రాయబారి అయిన గాల్‌బ్రేత్ నేడిక్కడ అన్నారు.

'భారతదేశానికి అమెరికా సాయం' విషయంలో చర్చలు జరుపడానికిక్కడకు శ్రీ గాల్‌బ్రేత్ వచ్చారు. ఆయన భారతదేశానికి అమెరికా చేసేసాయాన్ని అమెరికా సెనేటు విదేశీ వ్యవహారాల సంఘం ముందు సమర్థించడానికిగాను యిక్కడకువచ్చారు "అమెరికా తన శక్తి సంపదలను అనేక పథకాలపై పంపిణీ చేయడంకన్న కొన్నింటిపైన కేంద్రీకరించవల్సిందిగా తాను విజ్ఞప్తి చేస్తూ వచ్చినట్లు ఆయన అన్నారు.

"భారతదేశానికి ఎట్టి సాయం చేయాలి అనేది తనకు నిర్ధారణగా తెలుసునని ఆయన విమానాశ్రయంలోని విలేఖరులకు చెప్పారు

ఇటీవల శ్రీమతి కామాడీ భారత పర్యటన ప్రస్తావనచేసి ఆయన యిలా అన్నారు

కొందరు, లేదా చాలామంది అనిగాక భారతదేశంలోని అందరూ, ఏకగ్రీవంగా అమెరికా ఘనస్వాగతమిచ్చారు. బహుశా యీ అవకాశం పొందిన తొలి అతిథి అమెరికా కూడా."

భారతదేశం వామపక్షాలవైపు మొగ్గుచూపుతున్నదనే వార్తపై వ్యాఖ్యానించమని ఒక విలేఖరి కోరగా "అమెరికా సరంచిమాదా అలాగే వ్యాఖ్యానించేవారు కొందరున్నారని" శ్రీ గాల్‌బ్రేత్ అన్నారు.

ఖైదీల మార్పిడి

భారత సమాధానానికి పోర్చుగల్ నిరీక్షణ

లిబ్బన్ మార్చి 28 ఖైదీల మార్పిడి భారతీయుల విడుదల విషయంలో "మార్చి 6వ తేదీనాడు తాము భారతదేశానికి కొన్ని ప్రతిపాదనలు చేస్తూ పంపిన లేఖ పరిష్కారానికి అనుకూలించగలదనే విశ్వసిస్తున్నామని పోర్చుగల్ ప్రభుత్వం నేడిక్కడ ఒక ప్రకటన విడుదల చేసింది.

"తాము కేవలం భారత ప్రభుత్వం అంగీకారానికి వేచివున్నామని అది రాగానే ఖైదీలను పౌరులను ఉభయత్ర మార్పిడి చేసేటందుకు ప్రయత్నాలు చేస్తామని ఆ ప్రకటనలో పోర్చుగల్ పేర్కొన్నది

ఐతే తాము భారతదేశానికి వ్రాసిన ప్రభుత్వం ద్వారా పంపిన లేఖ అందడంలో దురదృష్టవశాత్తు ఆలస్యం జరిగిందని ఆ ప్రకటనలో వున్నది.

శ్రీ నందాతో మహ్మద్ హట్టా చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 27: ప్రస్తుతం భారత పర్యటన కొనసాగిస్తున్న ఇండోనీషియా మాజీ ఉపాధ్యక్షుడు, డా. మహ్మద్ హట్టా నేడు కేంద్ర ప్రణాళికా మంత్రి, శ్రీ గుల్జారీలాల్ నందాను కలుసుకుని వారితో 45 నిమిషాలు సంభాషించారు.

4 వంక్తుల వరుసైన రబ్బరు స్టాంపు రు 1-50. రెండు స్టాంపుల ఆర్డర్లకు ఇంక్‌ప్యాడ్ ఉచితం. N. S Mani 56 K. P. Koil St Madras-15.

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥ 50న పై 1 రూ॥, 2 రూ॥ వాయిదా ప్రతినెలా రెండు యేండ్లలో తిరిగిచెల్లించు పద్ధతిపై పొందండి
SUJATA (Pri) LTD.,
40 Qutab Road, DELHI

రోజాపుష్ప లేహ్యము
అతిశీఘ్రం, గర్భవాతం మలబద్ధకం, హరింపి తక్కువగా విరోచనము శీఘ్రక్షీణ కలిగించును 15 మం॥ రుప్పీ రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మూర్ఛాపటాలు, కాంతిరు ఉచితం.
పి. శి. ఏ. అందు కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

నో టి ఫి కే షన్
నాగార్జునసాగర్ ఆనకట్టవద్దగల విశ్రాంతి గృహములన్ని తేదీ 1962 మార్చి 30 నుండి 31 వరకు మూసివేయబడును. ఈ సమయమందు సదరు ఆనకట్టను దర్శించుటకై ప్రజలు రాకుండునట్లు కోరడమైనది. సి దొరైస్వామి, సూపరింటెండింగు ఇంజనీరు.
ఇన్‌స్పెక్షన్ & కంట్రోల్, నాగార్జునసాగర్ డాం.

ఉచితం
బొంబాయి సైమన్ కంపెనీవారి సుప్రసిద్ధ హార్ పిన్నులు, జాకెట్ హూకులు, పగ్గరా వ్యాపారస్తులకు గవర్నమెంటు ప్రైజు బాండ్ పరిఫికేట్లు ఉచితముగా యివ్వబడును వివరాలకు రాయండి:
Saiman Manufacturing Co, Tardeo Bridge, Bombay-34.

కర్నూలుజిల్లా జడ్జిగారి కోర్టులో
O. P. 8 of 1962
అర్జీదారులు కళావంతి పురుషోత్తమరావు
నోటీసు
లేటు లేటు రామచంద్రబాలూశింగ్ అర్జీదారులు పేర వ్రాయించి యిచ్చిన వీలునామా అర్జీదారులు అతనికి రావలసిన బాకీలను రాబట్టుకొనుటకై పైకోర్టులో వారము అర్జీ దాఖలు చేసియుంటూ యున్నది. 17-4-1962 తేదీనాటికి పైకోర్టులో ఆక్షేపణదారులు తమ ఆక్షేపణలను తెలియపర్చుకోవలెను.
A. గోపాలాచార్యులు, B. A. B. L.
జిల్లాకోర్టు వక్కీలు, కర్నూలు.



స్టాకువద్ద లభించుటకు సిద్ధంగానున్నవి
విస్టర్ ఆయిల్ ఇంజన్లు
650 ఆర్.పి.ఎం.లో 6 హా.ప.
మనోహర్ బ్రదర్స్
37, ఎళంబాలుచెట్టి వీధి, మద్రాసు-1
ఫోను: 23274

కాశీ, బదరీ, కాశ్మీరు, ద్వారకల యాత్రలు చేయదలచుకున్నారా? బస్తే 25-4-62న60రో, 24-5-62న60రో, 5-6-62న25రో జాలకు
సంపూర్ణ ఉత్తర దేశ యాత్రలు
పై తేదీలలో విజయవాడనుంచి పైలుదేరు మా టూరిస్టు బండ్లలో ప్రయాణం చేయండి. వేలమించకుండా భోజనాలు స్నానాలు, భోజనంతో 60 రోజులకు రు. 325/- వెంటనే టిక్కెట్టు 13 రు50అడ్వాన్సునంపి మీసీట్లు రిజర్వుచేసుకోగోర్తాం పూర్తి వివరాలు ఫ్రీ.
వివరాలకు: గీతా ట్రావెల్ సర్వీస్ (రిజిస్టర్డు)
ఫోను: P. P. 729, పప్పుబజారు, విజయవాడ-1.
బ్రాంచి: శ్రీ పెర్కా సోమయ్యగారు, ముఖ్యార్గంజ్, హైదరాబాద్ ఫోన్ 5524

ది మద్రాసు సర్కిల్
పైప్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్
(ఐ యస్ ఐ: అల్కథేన్ పైపులు మరియు అల్కఫ్లాన్ ఫిట్టింగులకు దక్షిణ భారతదేశంలో స్టాకిస్టులు)
6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
తంతి: 'GALVANIZE' ఫోన్: 23901 (3 లైనులు)
"అల్కథేన్" పైపులు మరియు
"అల్కఫ్లాన్" ఫిట్టింగులు
ప్లంబింగ్ మరియు కోల్డు వాటర్ సర్వీసులకు
సులువుగా వేయుటకు మరియు లాభదాయకముగాను ఉండును.
మా హెడ్ ఆఫీసులోను మరియు బ్రాంచీలలోను ఎల్లవేళల దొరుకును మీ అవసరములకు యీ పైపులు మరియు ఫిట్టింగుల విషయమై దయచేసి మీకు దగ్గరగా వున్న మా ఆఫీసుతో సంప్రదించండి.
బ్రాంచీలు:
సికింద్రాబాదు — దండూ బిల్డింగ్సు, 1, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
బెంగుళూరు — పాకర్ బిల్డింగ్సు, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, బెంగుళూరు-2
కొచ్చిన్ — 4/6, బజార్ రోడ్డు, మట్టన్ చెరీ, కొచ్చిన్.
మంగుళూరు — టి. ఎస్. నెం. 10/764, బందర్ రోడ్, మంగుళూరు.
విజయవాడ — 'గోగినేని బిల్డింగ్స్', తంగయ్య అప్పారావు వీధి, విజయవాడ-1.
కోయంబత్తూరు — 4/2, లేక్ రోర్సు రోడ్, కోయంబత్తూరు-1.

అభివందనములు

సామర్లకోట అసెంబ్లీ నియోజకవర్గము నుండి కాంగ్రెసు అభ్యర్థిగా నన్ను గెలిపించిన అశేషమయిన కాంగ్రెసు కార్యకర్తలకు, కాంగ్రెసుమహాసంస్థపట్ల భక్తి విశ్వాసములుగల ఓటరు మహాశయులకు, విజయమును చేకూరినందులకు నన్ను అభినందిస్తూ పేలాది తంతులను, ఉత్తరములు పంపిన వారన్నేహితులకు, శ్రేయోభిలాషులకు ఇదే వాక్పూర్వక కృతజ్ఞతా పూర్వకమైన అభివందనములు

మహమ్మదు ఇస్మాయిలు,
సామర్లకోట నియోజకవర్గ కాంగ్రెసు శాసనసభ్యుడు. సామర్లకోట.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
టెండరు నోటీసు

సూపరింటెండెంటు ఇంజనీరు, కన్‌స్ట్రక్షను, కర్నూలు, వారి అధీనములో నున్న సుంకేసుల, గూడూరు మరియు చిత్తూరు సెంట్రల్ స్టోర్సువద్ద నుండు తీసివలె తెలుపబడిన తుక్కు సామగ్రులను కొని తీసికొనిపోవుటకు వీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	సుమారు పరిమాణం
1. ఎం.ఎస్. తుక్కు	58ఎం. టన్నులు
2. రాగి తుక్కు	2 ఎం. ,,
3. ఎ. సి ఎస్. ఆర్. తుక్కు	20 ఎం ,,
4. పైర్లు 700 × 20	210 నెంబర్లు
5. పాత ట్యూబులు 32 × 6"	124 ,,
6. తుక్కు వయరు జి. ఐ	2 5 ఎం టన్నులు
7. ఖాళీగాజు జాడీలు	39 నెంబర్లు
8. 4 గ్యాలన్ల కిరోసెన్ టిన్నులు	82 ,,
9. ఖాళీడ్రమ్ములు 5 గ్యాలన్లు	90 ,,
10. ఖాళీడ్రమ్ములు 45 గ్యాలన్లు	355 ,,

పై అయిటములు కన్నింటికిని టెండర్లను సూపరింటెండెంటు ఇంజనీరు, కన్‌స్ట్రక్షను, కర్నూలు వారిచే తేదీ 30-4-62 మధ్యాహ్నము 2 గంటల వరకు అందుకొనబడి, అదేదినము పా॥ 3 గంటలకు హాజరుకాగోరు టెండరు దార్ల సమక్షమున తెరువబడును.
సామగ్రుల షెడ్యూలు కాపీలు మరియు ఇతరవివరములను చీఫ్ అకౌంటెంటు ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగు ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ కర్నూలు వారికి ఫారము 1 కి రు 2-04 లను మనియార్డరు ద్వారా పంపించి తే 20-4-62 దీ వరకు పొందవచ్చును. లేక సూపరింటెండెంటు ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, కర్నూలు, వారి ఆఫీసు కన్ కౌంటరు వద్ద స్వయముగా చెల్లించిగాని తేదీ 30-4-62 మ॥ 1 గంటవరకు పొందవచ్చును. (సం) పి తిమ్మయ్య,
సూపరింటెండింగు ఇంజనీరు,
కన్‌స్ట్రక్షన్, కర్నూలు

అకౌంటెంట్ జనరల్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
వారి కార్యాలయము

ఆంధ్రప్రదేశ్‌లోని అకౌంటెంటు జనరల్ వారి కార్యాలయములలోను, హైదరాబాదు, పోస్టు ఆండ్ టెలిగ్రాఫ్స్ డిప్యూటీ అకౌంటెంటు జనరల్ వారి కార్యాలయములోను అప్పరు డివిజను గుమాస్తాల ఉద్యోగములకై జరుపు రిక్రూటుమెంటుకు సంబంధించిన పొధారణ వెయిటింగు లిస్టులో చేర్చబడుటకు గాను అభ్యర్థులనండి (అభ్యర్థుల స్వదస్తూరిలో) దరఖాస్తులు కోరబడుచున్నవి.
అభ్యర్థులు —(1) ఇండియా పౌరులు గాను లేక (i) భూటాన్ లేక (ii) నేపాల్ లేక ఇండియాలోని లోగడ స్థాపించి స్థావరములకు చెందినవారుగా గాని లేక (v) ఇండియనుగా వుంటూ పాకిస్తానునుండి వలస వచ్చి, ఇండియాలో స్థిరపడి జాగరూకులుగాను వుండవలెను పై పరుసక్రమములోని (ii) మరియు (iv) లకు చెందినవారు భారతి ప్రభుత్వము మంజూరుచేసిన అర్హతా పత్రములు దాఖలు చేయవలెను (iv)వ అయిటమ్రకింద వచ్చువారు ఒక ఏడాదికంటే ఉద్యోగములో నుండవలెనన్న యీలోగా ఇండియా పౌరుడుగా స్థిరపడిపోవలసి యున్నది. ఈ క్రింది వారికి ప్రత్యేకత చూపబడును.
(ఎ) ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్సు డిపార్టుమెంటు రిక్రూటుచేయబడిన ఉద్యోగులు (బి) డిఫెన్సు అకౌంట్సు డిపార్టుమెంటునుండి రిక్రూటుచేయబడిన ఉద్యోగులు (సి) రిక్రూటు చేయబడిన సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగులు లేక ఎకౌంటెంటు యూనిట్ వారి శిక్షార్థులమీరకు అదనపనిబ్బందిగా పరిగణింపబడినవారు (డి) ఎకౌంటెంటు యూనిట్ వారి శిక్షార్థులమీరకు గాక సాధారణ తగ్గింపుల ప్రకారము రిక్రూటుచేయబడిన సెంట్రల్ గవర్నమెంటు నౌకర్లు మరియు ఇండియాలో రేషనింగు లోలగింపబడినందున ఇండియాలో రేషనింగు మరియు సివిల్ సప్లయిస్ శాఖలకు చెందిరిక్రూటుచేయబడిన లేక చేయబడబోవు ఉద్యోగులు మరియు పునరావాస మంత్రిత్వశాఖలో డైరెక్టర్-జనరల్ ఆఫ్ రీసెటిల్‌మెంటు అండ్ ఎంప్లాయిమెంటువారి ప్రత్యేక పిలుపుమీరకు నియమింపబడి, అదనపనిబ్బందిగా పరిగణింపబడినవారు (ఇ) బ్రాన్చర్ బ్యూరోలో రిజిస్టరుచేసికొన్నవారు మరియు బర్మా స్వాతంత్ర్యమునకన బర్మా ఆడిట్ డిపార్టుమెంటునుండి సర్వీసు కాలము పూర్తికాకముందే రిటైరు చేయబడిన భారతీయులు మరియు బర్మా ప్రభుత్వమునకు చెందిన మాజీఉద్యోగులు (ఎఫ్) కాందిశీకులతో పహా ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజిలో రిజిస్టరు చేయించుకొన్నవారు. ఇతర వరతులన్నియు ఒకటిగా నున్నను, ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజిలో రిజిస్టరు చేసికొన్నవారికి ప్రాధాన్యత చూపబడును. షెడ్యూలు కులములు మరియు షెడ్యూల్డు తెగల వారికి రిజర్వుచేయబడు ఖాళీలసంఖ్య 53 మరియు 17వరుసక్రమానవుండవచ్చును
కనీస విద్యార్హతలు: యూనివర్శిటీ డిగ్రీ, ఇతర అర్హతలన్నియు సమానమైనను, హెచ్చువిద్యార్హతలు గలవారికి ప్రాధాన్యత చూపబడును.
వయో పరిమితి: అభ్యర్థులకు 1-7-1962 తేదీనాటికి, 18 యేండ్లు నిండియుండవలెను. అదే తేదీనాటికి హెచ్చు వయోపరిమితి 24 సంవత్సరాలు (షెడ్యూల్డు కులములు, షెడ్యూలు తెగలవారికి 29 యేండ్లు వుండగలదు) పని నుండి తొలగింపబడియున్న దరఖాస్తుదార్ల విషయములో యీ వయోపరిమితి కొంతవరకు పొడిగింపబడును.
జీతము స్కేలు —రు 130-5-160-8-200- ఇది -8-256- ఇది -8-280-10-300 మరియు ఇతర అలవెన్సులు. డిపార్టుమెంటు పరీక్షు కొరకై యీ జీతం రు 150 లకు పెంచబడును ఈ పరీక్షిపు ఒకయేడాది సర్వీసు అయిన తరువాత సర్వసామాన్యంగా కూర్చొనవచ్చును. ఈ పరీక్షలో ఉత్తీర్ణత మీద పెన్షన్ ధర్మమునుకూడ ఆధారపడి వుండును. విధించిన డిపార్టుమెంటల్ పరీక్షలందు ఉత్తీర్ణత చెందిన యెడల పై ఉద్యోగములకు ప్రమోషన్ పొందుటకు మంచి అవకాశములుగలవు
దరఖాస్తులలో యీ క్రింది వివరములు తెలుపుచూ "ది అకౌంటెంట జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు దక్కన్" వారి పేరునకు 10-4-1962 తేదీకి మించకుండా వారికి చేరునట్లు పంపవలెను. (1) దరఖాస్తు చేసిన ఉద్యోగము పేరు (2) అభ్యర్థి పేరు (విడి అక్షరములలో) (3) పోస్టల్ అడ్రసు (4) (ఎ) జాతి (బి) కులము (షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులవిషయంలో మాత్రమే) (5) విద్యార్హతలు (ఉత్తీర్ణత పొందిన పరీక్షలు—విడి వరుసగా) ఒక్కొక్క పరీక్ష పూర్తి చేసిన సంవత్సరము, పొందిన క్లాసు ప్రతి పబ్లిక్ పరీక్షయందు పొందిన మార్కుల పర్సంటేజి తప్పక తెలుపవలెను. (6) పుట్టినస్థలము, తేదీ (7) తెలిసిన భాషలు (ఎ) మాతృభాష (బి) ఇతర భాషలు, అందులో గల ప్రావీణ్యత వివరములు (8) లోగడ అనుభవమున్నచో ఆ వివరములు (9) ఇతర ప్రత్యేక విషయములు అవగాహనలోను అదనపు వ్యాపారములలోను గల ప్రావీణ్యతలు.
దరఖాస్తులు గల కవరుమీద "అప్పర్ డివిజన్ గుమాస్తా ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాయవలెను. దరఖాస్తులతో సత్ప్రతిపత్తి సర్టిఫికేట్లు, వయస్సు, విద్యార్హతలు దీనికి కాపీలు పంపకూడదు ఇవి వాపసుచేయబడవు. పొరబాటున పంపిన ఒరిజినల్ సర్టిఫికేట్లు వాపసుచేయు విషయములోగాని, లేక యితర వివరములకొరకు గాని వ్రాసే ఉత్తరాలకు ప్రత్యుత్తరాలు పంపబడవు
షెడ్యూల్డులకులములు షెడ్యూలు తెగకు చెందిన అభ్యర్థులు తాము ఆ కులమునకు/తెగలకు చెందినట్లు డిస్ట్రిక్టు మేజస్ట్రేటు/కలెక్టరు/రెవిన్యూ ఆఫీసరు తహసీలుదారుహోదాకు తగ్గని అధికారినుండి పొందిన సర్టిఫికేటు దరఖాస్తునకు జతపర్చవలెను అభ్యర్థులు తిమ్మన్నంత ఖర్చుతో హైదరాబాద్‌నకు ఇన్‌టర్వ్యూకు హాజరుకావలసియుండును షెడ్యూల్డు కులములు షెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులకు మాత్రం పాసింజరు రైలు ద్వారా సింగిల్ మూడవతరగతి రైలు చార్జీలు, తమ సాధారణ నివాస స్థలమునుండి, లేక తామునివాసముగా ప్రయాణము చేయు స్థలమునకు దగ్గరి మార్గమున రాకపోకలకు—ఒక్కొక్కవైపు ప్రయాణ దూరము యాభై మైళ్ళకు మించిన యెడల రెండింతలుగా చెల్లించబడును. నీట్లు రిజర్వు చేసికొనుటకు గాని రైలునందు నిద్రించు బర్తులకుగాని అదనముగా చెల్లించు సొమ్ము యేమైన ఉన్నచో అవి ఇవ్వబడవు. రోడ్డు ప్రయాణములకు రైలుతో సంబంధములేని ప్రదేశముల మధ్య నికరమైన బస్సు చార్జీలుగాని లేక మైలు ఒకటికి ఒక అణాచొప్పునగాని ఏది తక్కువయిన ఆ రేటు ఇవ్వబడును ఈ సొమ్ము పొందుటకు రోడ్డు ప్రయాణము ఒక్కొక్కవైపు ఇరవై మైళ్ళకు మించి యుండవలెను. అభ్యర్థులు తాము నిజముగా ప్రయాణము చేసినట్లు తెలుపుటకుగాను క్యాషు రసీదులు, బస్సు టిక్కెట్లు, పగ్గరాలకంటి నికరమైన బుజువులు హాజరుపర్చిన యెడల తెలిపినట్లు వారి ఖర్చులు చెల్లించబడును. తాము సాధారణముగా నివసించు ప్రదేశమును బుజువుపర్చుటకు అభ్యర్థి తన ఎస్. ఎస్. ఎల్. సి. సర్టిఫికేటుగాని, లేక స్థానిక తహసీలుదారు/పోలీసు మునిసిఫ్ లేక గజిటెడ్ ఆఫీసరు వద్దనుండి గాని సర్టిఫికేటు పొంది హాజరుపర్చవలెను.
ఇదివరకే ఉద్యోగములోనున్న అభ్యర్థులు, తమ దరఖాస్తులను, తమ ఆధీకార్ల ద్వారా పంపవలెను.
DA-502(2)/61

ప్రతివారపుయిగ్ దరిందరూనికి
పనామా బనియన్లు
కొనుడాడు
పనామా హోసైరీ తిరుపూరు

దక్షిణ రైల్వే
పూచీగల శీఘ్ర రవాణా సర్వీసు

తే 18-4-1962 దీనుండి వారములో రెండుమార్లు సాల్టుకొటాన్సు నుండి కాకినాడ పోర్టుకు, వాగను బరువులో పంపు గూడ్సు మాత్రము చేరవేయుటకై పూచీగల శీఘ్ర రవాణా సర్వీసు ప్రారంభింపబడును. రవాణా కాలము బుకింగు తేదీ మినహాయించి, 6 (ఆరు) దినములు సాల్టుకొటాన్సువద్ద యీస్కీము క్రింద బుకింగు, బుధ, శుక్రవారములలో చేయబడును.
సాధారణ గూడ్సు రవాణా చార్జీలకు తోడు, మామూలుగా యీ శీఘ్ర రవాణా సర్వీసునకు విధింపబడు అదనపు చార్జీలు కూడా వసూలుచేయబడును.
పూర్తి వివరములను, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు-3 లేక ఆయా స్టేషనుల నుండి పొందవచ్చును
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

డిపార్టుమెంటు వారిచే వడుపబడు కుటరంగ సంస్థలకు 150 (వందయాభై టన్నులు మాత్రము) టన్నుల పచ్చి బియ్యం సరఫరాచేయుటకు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే మద్రాసు-3 వారిచేత పీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి
టెండరుఫారములు వారి చేయుటకు చివరి తేదీ: 2-4-62 మ॥ 3 గం
చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి ఎర్నెస్టు సొమ్ము చెల్లించుటకు చివరి తేదీ 7-4-62 మ 3 గం॥
టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ 10-4-62 మ॥ 3 గం
టెండరు ఫారములకు, ఫారం 1 కి రు. 2 (రెండు రూపాయలు మాత్రము) స్వయంగా గాని లేక మనియార్డరు ద్వారా మాత్రము చీఫ్ క్యాషియరు, దక్షిణ రైల్వే, మద్రాసు-3. వారికి చెల్లించి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారి వద్దనుండి పొందవచ్చును (టెండరు ఫారములు ఇతరులకు మార్చబడదు)
ఇతర వివరములను టెండరు ఫారములో చూచుకొనవచ్చును
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.
22-3-62 మద్రాసు-3.

కడప రెవెన్యూస్పోర్టులో గెలుపొందిన వారికి శ్రీమతి చిత్ర గోపాలకృష్ణన్ బహుమతులు పంచిపెట్టినప్పటి ఫొటో దీనిలో ఎడమనుంచి కుడికి వరసగా కూర్చున్నవారు శ్రీ ఎం. గోపాలకృష్ణ (జిల్లాకలక్టరు) శ్రీ పి. పి. పవిత్రన్ (పోలీసు సూపరింటెండెంటు) శ్రీమతి చిత్ర గోపాలకృష్ణన్. షీల్డును స్వీకరిస్తున్నవారు రాజంపేట సబ్-కలక్టరు



2వ ఇన్నింగ్స్‌వికెట్లు 8వ్వుడగ 113 పరుగులు భారత్ కు లోపం
475 పరుగులకు వెస్ట్‌ఇండీస్ ఆల్‌ఔట్

(బ్రిడ్జిటౌన్, మార్చి 27:

భారత్-వెస్ట్ ఇండీస్ మూడవ టెస్టు క్రికెట్ పోటీలో ఇంకా ఒక్కరోజు ఆట మిగిలివుండగా భారత్ కు రెండవ ఇన్నింగ్స్‌లో ఎనిమిది వికెట్లు నిక్షేపంగా వుండగా 113 పరుగులు వెనుకపడివున్నది.

వెస్ట్-ఇండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 475 పరుగులకు ఆల్ ఔటు అయినది. వారి నాయకుడు వారెల్ 77 పరుగులు చేశారు.
మొదటి ఇన్నింగ్స్‌లో 258 పరుగులు గానించిన భారత్ నేడు 248 మినహాలు పేరు బ్యాటు చేసి, రెండవ ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లకు 104 పరుగులు చేసింది.
స్కోరు సంగ్రహ స్వరూపమిది:
భారత్: మొదటి ఇన్నింగ్స్-258.
వెస్ట్-ఇండీస్: మొదటి ఇన్నింగ్స్ 478.
[కుంట్ 59, మెక్‌మొరిస్ 89, కాన్యాయ్ 89, హోబ్రీ 42, సాలమన్ 96, గిబ్స్ 7, వారెల్ 77, స్టెయర్స్-7, హాల్ 8- అజేయ (ఔట్ కాలేదు)-40, వాలెంటైన్ 4, ఎక్స్‌ట్రాలు-12, పరి ఒక వికెట్, దురాని, సద్కర్ణీ, బోర్డ, ఉమ్రిగర్ తలా రెండు వికెట్లు పడ్డ పరిచారు]
వికెట్లు పడినదశలు: 1-67, 2-152, 3-226, 4-255, 5 282, 6-878, 7-894, 8-899 9-454
భారత్: రెండవ ఇన్నింగ్స్-రెండు వికెట్లకు 104.
జయసింహ - ఎల్. బి డబ్ల్యు, (బి) స్టెయర్స్-0.
సర్దేశాయ్ (ఔట్ కాలేదు)-47.
సర్టీ ఎల్. బి. డబ్ల్యు-(బి) స్టెయర్స్ 36.
మంజ్రేకర్ (ఔట్ కాలేదు)-14.
వికెట్లు పడిన దశలు 1-0, 2-60.

ఫ్రేజర్ పై కృష్ణన్
సులభ విజయం

కొల్హాపూర్ (మహారాష్ట్ర) మార్చి 27: నేడిక్కడ ఎగ్జిబిషన్ టెన్నిస్ మ్యాచిలో శ్రీ ఆర్. కృష్ణన్, శ్రీ నీల్ ఫ్రేజర్ను (ఆస్ట్రేలియా) 6-4, 6-2 గేములతో ఓడించివేశారు
జాన్ ఫ్రేజర్, పరేష్ కుమార్‌ల మధ్య పోటీ 6-4, 1-6 గేములలో వుండగా ఆపివేశారు.
డబుల్స్ మ్యాచీలో కృష్ణన్, కుమార్‌లు ఫ్రేజర్ సోదరులపై 6-8, 6-8, 7-5 గేముల తో గెలుపొందారు.

ఖమ్మం ఉద్యోగుల ఆటలపోటీలు

ఖమ్మం మార్చి 26: ఖమ్మంజిల్లా రెవెన్యూ సిబ్బంది ఆటలపోటీలు 17, 18 తేదీలలో జయప్రదంగా, ఉత్సాహభరితంగా నిర్వహింపబడినవి. ప్రారంభ 'పెవిలియన్ గ్రౌండు' లో ప్రారంభమైన యీ ఆటలపోటీలకు ఖమ్మంజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ. వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం జరిపారు. కొన్ని ప్రత్యేకమైన ఆటలలో పురజనులూ, ఇతర శాఖలవారు కూడా పోటీలలో పాల్గొనే అవకాశం కలిగించబడింది
జిల్లాలో ప్రథమంగా నిర్వహించబడుతున్న యీ రెవెన్యూ ఆటలపోటీలలో గెలుపొందినవారికి జిల్లా కలెక్టరు ఏతమణి శ్రీమతి వి లీలా శ్రీనివాసాచారి బహుమతి ప్రదానం చేశారు.
చదరంగపోటీలో ప్రథమస్థానాన్ని శ్రీ డి. వి సుబ్రహ్మణ్యం, ద్వితీయ స్థానాన్ని శ్రీ కె వి వెంకటేశ్వరరావు వహించారు
కాబడ్డీ పోటీలో ఖాంపియన్‌షిప్‌ను కేశవరావు టీము సాధించింది
ఎథ్లెటిక్స్‌లోను, కొన్ని గేముల లోనుకూడా పోటీలుజరిగినవి. (స్వ వి.)

బర్మా హిందువుల ఐక్యసభ
దేశ్‌ముఖ్, మున్షీల సందేశాలు

రంగూన్, మార్చి 25
బర్మాలో గల హిందువులందరి మధ్య మైత్రి సత్సంబంధాలను నెలకొల్పి ఐక్యతను సాధించవలెనే సభాలయంతో, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు కేడిక్కడ హిందూమహాసభను స్థాపించారు.
ఈ మహాసభకు సందేశాలను శుభాకాంక్షలను పంపిన వారిలో శ్రీ చింతామణిదేశ్ ముఖ్, శ్రీ కె. ఎం. మున్షీ లు వున్నారు,
ఈ మహాసభ అధ్యక్షుడు శ్రీ దీనబాంధ బర్మాలోని హిందువులందరూ సమరస భావంతో ఒక్కటి కావటి మీదికి రావాల్సిన అగత్యాన్ని నొక్కి చెప్పారు. ఈ కేంద్ర మహాసభకు దేశవ్యాప్తంగా శాఖలుంటాయి
బర్మాలో హిందువులు చాలామంది వున్నా తెగలుగా విడిపోయివున్నారు వారిలో ఐక్యతను తేవాలని, అశేష ప్రముఖులు వుపన్యసించారు.

డి. యం. కె.
శాసనసభ్యుని అరెస్టు

కడలూరు మార్చి 25 నిన్న రాత్రి కడలూరు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. ఆర్. అహమ్మద్ శ్రీయుతులు యస్ కృష్ణమూర్తి యం. యల్. ఎ యల్. కుప్పుస్వామి, ధర్మలింగం, దండపాణి అనేవారిని అరెస్టు చేశారు. దరిమిలా వారిని జామీను మీద విడుదల చేశారు.
మార్చి 22 వ తేదీన కడలూరుదగ్గరి తిరువాతిలో పథలో అల్లరి జరుగగా పీరు పోలీసులను విధి నిర్వహించకుండా అటకాయించినట్లు తెలుస్తున్నది.

తల్లి బిడ్డల సజీవదహనం
అల్లీనగరం అగ్నిప్రమాదంలో ఘోరం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 27. శ్రీకాకుళముజిల్లా, అల్లినగరములో మార్చి 25 వ ఇల్లు తగులబడి ఒక పడిచయస్సు స్త్రీ ఆమె 8 సంవత్సరాల కుమార్తె సజీవదహనము అయినట్లు తెలుస్తోంది. రజక స్త్రీ కుమలక్ష్మి ఆమె కుమార్తె అని రమ్మ మంటల్లో చిక్కుకున్నారు వారిని రక్షించటానికి జరిగిన ప్రయత్నము విఫలమైంది.

6 ఏళ్ల బాలుని దహనం

విశాఖపట్నం జిల్లా అక్కిరెడ్డి పాలెంలో 28 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదములో 6 సంవత్సరాల బాలుడొకడు మరణించాడు. 60 పాకలు బూడిద అయిపోయినట్లు ఇక్కడికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

అకౌంటెంట్

[తెలుగులో వార్తలు: ఉ: 7: ము: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. ము: 1-30; సా: 6: రా: 9]

శుక్రవారం, మార్చి 30

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)
ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని: యాదగిరి లక్ష్మీనృసింహ సుప్రభాతం 6-55 కార్యక్రమ వివరణ 7-15 గాంధీమార్గము (విజయవాడనుండి రిలే) 7-30 మండా బలరామశర్మ వేణువు 8-15 హిం. వా 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 స్త్రీ సంసార్ 1-30 మానిక్ రావ్ రాయ్ మార్కర్: ఖయాల్ 2-00 వి వరి 2-10 ఉ. వా. 2-20 వి వరి 2-30 వాతావరణ సూచన,
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వాణిక (ఉర్దూ) 7-15 గాంధీకథ 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 8-55 (న్యూఢిల్లీ నుండి రిలే) 9-15 ఉ వా. 9-30 వాణిక (విజయవాడనుండి రిలే) 9-45 సుగం సంగీత: సుశీలా వ్యాపారి 10-00 మానిక్ రావ్ రాయ్ మార్కర్ ఖయాల్ 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)
(60.12 మీటర్లు)
ఉ॥ 6-30 ఎ వరె.
(42 02 మీటర్లు)
ఉ॥ 8-00 ఎ వరె
మ॥ 12-30 ఎ వరె 1-00 మండా బలరామశర్మ: వేణువు 1-30 ఎ వరె 2-00 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ 2-30 వాతావరణ సూచన,
(60 12 మీటర్లు)
సా॥ 6-00 ఎ వరె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వరె 9-15 విహారిక వాద్య సంగీతం విలియ విద్వాంసులు 9-30 ఎ వరె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)
ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని (హైదరాబాదు నుండి రిలే) 6-55 ప్రసార వివరణలు 7-15 గాంధీజీ జీవిత గాథలు; భజన 7-30 హైదరాబాదు వరె 8-15 హిం వా.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 చీరాల వెంకటేశ్వర్లు 1-30 లలిత సంగీతం 2-00 వాతావరణ సూచన.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీత కచేరీ (మద్రాసునుండి రిలే) 9-15 ఇమ్రాన్ హుస్సేన్ ఖాన్ సితార్ 9-30 వాణిక (హైదరాబాద్ నుండి రిలే) 9-45 చీరాల వెంకటేశ్వర్లు 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416 7 మీటర్లు)
ఉ॥ 6-45 సుంకరశాస్త్రం, 6-50 తుది పాడల్ గళి, 7-00 వాద్యగోష్ఠి, 7-10 వేటి కార్యక్రమ వివరణ, 7-15 త. వా. 7-30 తిరుచ్చిరిలే 8-00 సుధురగీతం.
మ॥ 1 00 హిందూస్థానీ సంగీతం: ఎమ్ ఆర్ గౌతం, 1-30 గానమంజరి, 1-40 హిం వా. 1-50 గీతమంజరి 2-00 త. వా. 2-10 వృత్తివిద్యాశిక్షణ 2-30 వాతావరణ సూచన.
సా॥ 5-30 సుఖవీణ. విలయవిద్వాంసుడు, 5-45 గాంధీకథ, 6-00 భజన్, 6-05 ప

మదరాసు వార్తలు

తమిళములో ప్రమాణ స్వీకరణ

మద్రాస్, మార్చి 28. నూతనముగా పార్లమెంటుకు ఎన్నికైన డి. యం. కె. సభ్యులు తమిళములో ప్రమాణ స్వీకారము చేసారని అన్నమ్మన్‌కోయిల్ పైదాకములో బహిరంగ సభలో శ్రీ కె. వి. హరిదాస్, చెల్లడించారు. మద్రాస్ నగరం తరగతి నగరము చేయడానికికూడా కృషి చేస్తామన్నారు.

అఖిల భారత మేయర్ల మండలి

మద్రాస్, మార్చి 28: అఖిలభారత మేయర్ల మండలి సమావేశము ఈ సంవత్సరం జూన్‌లో మద్రాస్‌లో జరుగుతుంది. పెద్ద కార్పొరేషన్‌లు కేంద్ర శాసనము వ్యవహారాలింత బడాలని మండలి కార్యవర్గము మూత్రప్రాయంగా అమోదించినట్లు కార్యవర్గ సమావేశమునుండి తిరిగి వచ్చిన మద్రాసు మేయర్ శ్రీ కుచేలర్ చెప్పారు.

మహాబలిపురానికి మంచినీటి సరఫరా

మద్రాసు, మార్చి 26: ప్రముఖ యాత్రాస్థలం మహాబలిపురంలో నడబోసిన నీటిసరఫరా గురించి అధికారులు ఆలోచిస్తున్నారు. విదేశీయులతో సహా రోజుకు 1500 మంది ఈ క్షేత్రానికి వస్తూ వుంటారు.

ఉథాంట్

లండన్, మార్చి 27: సమితి ప్రధాన కార్యదర్శి జూలై నెలలో లండన్‌కు రాగలరని, బ్రిటిష్ ప్రభుత్వ అతిథిగా ఆయన వుంటారని నేడు ప్రకటించారు



భారతి విస్కిట్ ఉత్పత్తిదారుల సంఘం పన్నెండవ వార్షికసభ మార్చి 28 న న్యూఢిల్లీలో జరిగింది. ఇది ఆ సభలో పాల్గొన్న సంఘ సభ్యుల ఫొటో.

బళ్లారి పట్టణానికి తుంగభద్ర నీరు

రెండు నెలల్లో సప్లయి: 85 లక్షల ఖర్చుతో సమగ్ర పథకం

(స్వకీయ విలేఖరి)

బళ్లారి, మార్చి 26: బళ్లారి పట్టణంలో నీటి సప్లయిని రోజుకు 450 వేల గ్యాలనులనుంచి ఏడు లక్షల గ్యాలనులకు పెంచగల కొత్త పంపును పట్టణానికి అయిదుమైళ్లి దూరంలోవున్న ఓలిన హల్లిలో ఏర్పాటుచేశారు. పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ వి. ఎన్. రెడ్డి దీనికి ప్రారంభోత్సవం చేశారు. డిప్యూటీ కమీషనరు శ్రీ ఎం. సిద్దయ్య ఈ పథకం అధ్యక్షత వహిస్తూ 70 వేల రూపాయల ఖర్చుతో ఈ అదనపు నీటి సప్లయి చేస్తున్నామన్నారు. పరపగా గత పాలకు సంవత్సరాలుగా పరాలు పరపడవందున పట్టణ ప్రజలు నీటికి కటకట పడుతున్నారని, ఈ కొత్త పంపు ఏర్పాటుకల వారికి తక్షణం కొంత సహాయం జరగగలదని చెప్పారు.

అంతకుముందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ మూర్తి సభికులకు స్వాగతం చెబుతూ ఈ కొత్త పంపువల్ల పట్టణానికి వెంటనే నీటి సప్లయిలను మెరుగుపరచే అవకాశం లభించడం మూత్రమే కాక, ఇక రెండు నెలలలోనే తుంగభద్ర దిగువకాల్వనుంచి మామూలు నీటిని సప్లయి చేయడానికి కూడా వీలుపడుతుందన్నారు. 85 లక్షలు ఖర్చుతో ఉద్దేశించిన సమగ్ర పథకంలో ఇది తొలి ఏర్పాటుగా వుందని వివరించారు

శ్రీయుతులు అల్లం కరిబసప్ప (ఎం. ఎల్. ఎ) వై. మహాబలేశ్వరప్ప, డి. గోపీబాబారావు, బాష్కరరాయుడు, ఖాదర్ పాషా (కాన్సిలర్లు) సురేంద్రబాబు (కమీషనర్) బసలరావు (మునిసిపల్ ఇంజనీరు) ప్రభృతులు కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు

శ్రీ కెనెడీ భారత్ సందర్శనం

శీతాకాలంలో సంభవం

వాషింగ్టన్, మార్చి 27 అమెరికా అధ్యక్షుని భారత్ పర్యటని భారత ప్రధానిపంపిన ఆహ్వానం నేడు శ్రీ కెనెడీకి వైట్ హౌస్‌లో అందజేయబడింది ముఖతః ఆయన రాష్ట్ర వ్యాఖ్యానం చేయలేదుగాని అది ఆయనకు చాలా ఆనందమిచ్చిందనే పరిశీలకులు భావించుతున్నారు. పరిశీలకుల భావనలనుబట్టి రాసున్న శీతాకాలంలో శ్రీ కెనెడి భారతదేశానికి రావచ్చును.

ఫిలిప్ రాకుమారుని కారుపై గుడ్లు

బ్యూనస్ ఐర్స్‌లో సంఘటన

బ్యూనస్ ఐర్స్, మార్చి 26: ఎడింబరో ప్రభువు విన్నయిక్కడ కారులో పోతూ ఉండగా యిద్దరు వ్యక్తులు ఆయన కారుమీద ఒక టొమాటోను, రెండు గుడ్లను గిరవాటు వేశారు. అయితే అవి యేవీ ఆయనకు తగలలేదు

వీరిట్లాంటి అహాయిత్యపు పనికి కలపడ్డందుకు గుంపులో కొందరు రెచ్చిపోయి ఆ యిద్దరిలో ఒకనిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. రెండో వ్యక్తి జారుకున్నాడు.

ఈ పట్టుబడ్డవ్యక్తి 'తకూరా' అనే అతివాద జాతీయోద్యమ సంఘానికి చెందినవాడని పోలీసులు చెప్పారు.

ఫిలిప్ రాకుమారుడు ఇంగ్లీషు కేంద్రమంచి బళ్ళిపోయేటప్పుడు ప్రజలు అతివేలమైన ఉత్సాహంతో జయ జయధ్వానాలు చేశారు

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ ఈ ప్రణాళికలో పూర్తికాదు

అమెరికా భాగస్వామ్యంపై త్వరలో ప్రకటన: భారత నిపుణుల వాషింగ్టన్ యాత్రా సన్నాహం

కలకత్తా, మార్చి 27: బొకారో ఉక్కు కర్మాగారం స్థాపనలో అమెరికా భాగస్వామ్యాన్ని గురించి కొద్ది రోజుల్లో ఒక ప్రకటన వెలువడగలదని భావిస్తున్నారు

ఈ విషయమై త్వరలో ఒక నిర్ణయము జరుగనుండటాన్ని బట్టి, బొకారో పథకాన్ని ఖరారుచేసుకొనే నిమిత్తం భారత నిపుణులు వాషింగ్టన్‌కు బయలు దేరటానికి సిద్ధం అవుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను గురించి పరిశీలించడ వర్చులు జరుపుతారు

ఇప్పుడే యింకో ఉక్కు కర్మాగారాన్ని నిర్వహించేందుకు హిందూస్థాన్ ఉక్కు సంస్థ అంత అర్హతగా లేదన్న వార్తను అంగీకరించటానికి ఈ సంస్థ శాఖాధికారులు సుముఖంగా లేకపోవటమే బొకారో సంస్థ వెలశాటం జరిగితే దాని కార్యభారానికి హిందూస్థాన్ సంస్థ ప్రస్తుతం తూగలేదని ప్రణాళికాసంఘం దృఢంగా భావిస్తున్నది మరికొన్ని అదనపు కార్యాలయాలను అప్పగించే ముందు హిందూస్థాన్ సంస్థను తూర్పుగా పునర్వ్యవస్థీకరించి పరిపక్వపరచవలసి వుంటుంది ప్రణాళికాసంఘం వ్యక్తం చేసింది దీనివల్లే భారతీయ సలహాదారుల భూమికకు ప్రాధాన్యం హెచ్చింది.

ఒకవేళ అమెరికా ప్రభుత్వ నిర్ణయము అనుకూలంగానే ఉన్నప్పటికీ మూడవప్రణాళికాకాలంలో బొకారో ఉక్కు కర్మాగారాన్ని పూర్తి చేయటానికి అట్టే అవకాశంలేదని భావిస్తున్నారు

1966 లోగా ముగించవలసిన ప్రధానమైన కొత్త ప్రాజెక్టుగా భారత ప్రభుత్వం బొకారో కర్మాగారాన్ని మూడవప్రణాళికలో చేర్చింది.

మూడవప్రణాళిక ఆరంభమై అప్పుడే ఒక సంవత్సరం గడిచిపోయింది. భారతి సలహాదారులు ప్రాజెక్టు తుది నివేదికను గురించి శ్రద్ధగా కృషి చేస్తున్నట్లు యిప్పుడు తెలుస్తున్నది.

ప్రాతిపదిక నివేదికనుబట్టి, యీ ప్రాజెక్టు 1966-67 నాటికల్లా 10 లక్షల ఇన్గాట్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగలిగి ఉంటుంది. 1971 నాటికి 30-40 లక్షల టన్నులను ఉత్పత్తి చేయగలిగేటంతగా విస్తరింపబడుతుందనీ ఆ తరువాత క్రమంగా 100-120 లక్షల టన్నులు ఉత్పత్తి చేయగలదనీ సూచిస్తున్నారు

ప్రాజెక్టు పూర్తిగానే అర్థవు ఇచ్చిన తరువాతి యంత్రాలను బొకారో వద్దగల ఫ్యాక్టరీ స్థలానికి చెప్పటానికి అమెరికా సంస్థలకు ఎంత లేదన్నా కనీసం 30 నూహాలైనా పట్టవచ్చునని తెలుస్తున్నది. యంత్రాల స్థాపనకు యింకో ఏడెనిమిదినూహాలు పడుతుంది మొత్తం యీ అడ్డంకులన్నిటినీ అధిగమించి ప్రాజెక్టు ప్రాతిపదికి ఘట్టానికి చేరుకొని పని ప్రారంభించటానికి అధమపక్షం మూడు సంవత్సరాలు పటవచ్చునని ఎవరులు అంచనా ఈ పరిస్థితుల్లో మూడవప్రణాళికా కాలంలో మొట్ట మొదటి కొలిమి అయినా పని ప్రారంభించగలదనటానికి ఏమాత్రం ఆస్కారం లేదు.

ఇండియన్ ఆయిల్ కంపెనీ వ్యాపారం

ఈ ఏడు 260 లక్షలు నష్టం

న్యూ ఢిల్లీ మార్చి 27: ప్రభుత్వ ఆధ్వర్యానగల ఇండియన్ ఆయిల్ కంపెనీ, తమస్థ మార్కెటింగ్ రంగంలో ప్రవేశించడంవల్ల దేశంలో అమ్మే పెట్రోలియం సరుకుల ధరల వ్యవస్థపై పడిన ప్రభావం "శ్రద్ధగా గమనించి తగినది" అని ఆ కంపెనీ వర్ణించింది.

కంపెనీ 1961 నివేదికను నేడు లోక్‌సభకు సమర్పించారు. ఈ రంగంలో తాను ప్రవేశించడం వల్ల ప్రభుత్వానికి ప్రభుత్వ సంస్థలకు ఇదివరలో విదేశీ చమురు సంస్థల మూలంగా సంభవించిన నష్టాన్ని పూడ్చగలిగి 10 రెట్లు ప్రయోజనం చేకూర్చ గలిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. అందులో ఇంకా ఇలా వున్నది:

"ఈ కంపెనీ ఈ ఏడు రు 260 లక్షలు పైగా నష్టం వచ్చింది. హైస్పీడ్ డీజెల్ ఆయిల్ అమ్మకంలో విదేశీ కంపెనీల పోటీమూలంగా ఇది సంభవించింది."

"దేశంలోని వివిధ ప్రాంతాలలో నిల్వ చేసేశక్తి పెంచడంలో అభివృద్ధి సాధిస్తున్నది ఇంతవరకు 44700 టన్నులు నిల్వచేసే శక్తిని సాధించగలిగింది. కంపెనీ ప్రథమదశ ప్రణాళికాలంలో రు 420 లక్షలఖర్చు వుతుంది. ప్రధాన రేవులవద్ద 135 వేలం టన్నులు నిల్వచేసే పథకం వున్నది. లక్ష టన్నులు తూర్పు ఉత్తర భారతి ప్రాంతాలలో నిల్వ చేస్తారు. ఇదిగాక 50 డిపోలు నిర్మాణం సాగుతున్నది"

"కంపెనీ సప్లయిలు సిద్ధమయ్యేవరకు విదేశీ కంపెనీలు తమ ధరలు తగ్గించి పోటీకి దిగాయి అందువల్ల ఆపోటీని ఎదుర్కొనేందుకు ఈ కంపెనీ తగు విధంగా సిద్ధపడవలసి వచ్చింది."

మంత్రుల ప్రయివేటు కార్యదర్శులు

హైదరాబాదు, మార్చి 26: సహకారసంస్థల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ యస్. ఎస్. పంతులును మార్చి 15 న లేదీనుండి ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రికి ప్రయివేటు కార్యదర్శిగా నియమించారు

ప్రభుత్వములో అసిస్టెంటు కార్యదర్శి శ్రీ కనకయ్యగారి పర్మిట్ మార్చి 12 న లేదీనుండి విద్యామంత్రికి ప్రవేటు కార్యదర్శిగా పనిచేస్తున్నారు,

కమర్షియల్ టాక్సు ఆఫీసరు శ్రీ ఎ. వి. ఆర్. కృష్ణమూర్తిని మార్చి 12 నుండి న్యాయ, సహకారశాఖల మంత్రికి ప్రయివేటు కార్యదర్శిగానియమించారు

హాంగీకి పంపేను డైరెక్టరు పి. వి. శ్రీ యల్. సుబ్బయ్యను ధర్మాదాయాల మంత్రికి ప్రయివేటు కార్యదర్శిగానియమించారు.

ఐరోపాపై రష్యా దాడిచేస్తే అమెరికాచే ముందు అణ్వస్త్ర ప్రయోగం: ఈవినింగ్ పోస్ట్ కథనం

న్యూయార్క్, మార్చి 28:

కొన్ని పరిస్థితులలో ఫలితాలు, పరిణామాలూ ఏమైనా అమెరికాయే ముందు అణ్వస్త్రాలతో దెబ్బతీయ సిద్ధంగా వుండాలని అధ్యక్షుడు కెనెడీ తనతో ఒక గోష్ఠిలో చెప్పినట్లు స్టీవార్ట్ ఆల్సాప్ అనే జర్నలిస్టు "పాటర్ జే ఈవినింగ్ పోస్ట్"లో వ్రాసిన వ్యాసంలో పేర్కొన్నారు.

అధ్యక్ష భవనంలో జరిగిన గోష్ఠిలో శ్రీ కెనెడీ ఇంకా యిలా చెప్పినారట

"కొన్ని పరిస్థితులలో ఉదాహరణకు పశ్చిమ బెర్లిన్‌పై రష్యా దాడి జరిగితే మనమే ముందు అణ్వాయుధం ప్రయోగించ సంసిద్ధులమై వుండాలి. కొన్ని కొన్ని అవాంతరాలలో మనమే చొరవ తీసుకొని వ్యవహరించవలసి వుంటుంది"

బెర్లిన్‌ను బుద్ధిపూర్వకంగా యిచ్చివాపోవడమనడంలో అణ్వస్త్ర యుద్ధానికి కెనెడీ ఖచ్చితంగా సిద్ధపడవడ్డువల్లనే బెర్లిన్ యింతవరకు భద్రంగా వున్నదని వ్యాసరచయిత వ్యాఖ్యానించారు.

అధ్యక్ష కార్యాలయం కథనం

పశ్చిమ బెర్లిన్‌పై సోవియెట్ రష్యా దాడి జరిగితే అమెరికా ఆయుధాలతో పెద్ద పెట్టున దాడిసాగిస్తే సమస్త విధానాలలో ప్రతిఘటించడమే అమెరికా విధానమని వాషింగ్టన్‌లో అధ్యక్ష కార్యాలయంనుంచి నిన్న ఒక ప్రకటన వెలువడింది.

శ్రీ స్టీవర్ట్ ఆల్సాప్ వ్యాసం గురించి విలేఖరులు ప్రశ్నించగా అధ్యక్ష కార్యాలయ ప్రతినిధి శ్రీ పియరీ సాలింగర్ పై వివరణ చేశారు.

రస్క్ తిరోగామి: చర్చలపై ఆశాభావం

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ కెనెడీనుంచి విమానంలో వాషింగ్టన్‌కు తిరిగి వచ్చేశారు.

విలేఖరులతో జెనీవా చర్చలపై ఆయన ముద్దుటిమాటలు ఆశే అంశాలపై సమాధానానికి ఆస్కారం కలదన్నారు అయితే తలనొప్పి కలిగించగల ముఖ్య సమస్యలు కూడా కొన్ని వున్నవని తెలియజేశారు.

నీతి నిజాయితీ పెరిగితేనే ప్రజాస్వామ్యానికి రక్షా

శ్రీ తెన్నేటి హెచ్చరిక: ప్రజల్ని చైతన్యవంతులుగా చేయాలని పెమ్మరాజు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 26:— అధికారములోకి వచ్చినవారిలో ఎక్కువగా అసురిక సంపత్తి పెరిగి దైవ సంపత్తి తగ్గుతోంది బహిరంగముగా ప్రజాస్వామ్య స్వరూపము, అంతరంగములో నియంతృత్వ ధోరణి ప్రస్ఫుటముగా కనిపిస్తున్నది ప్రజలలోను, ప్రభుత్వాధిపత్యము వహించినవారిలోను నీతి నిజాయితీ పెరిగి ఉత్తమ ప్రమాణాలు ఏర్పరచుకుంటే తప్ప మన ప్రజాస్వామ్యానికి రక్షణ కనిపించదు మనచుట్టూ ఉన్న దేశాల గుణపాఠాలను మనము చూసి అయినా నేర్చుకోవాలి" అని శ్రీ తెన్నేటి విశ్వనాథం పెంచిన కె. యం. పి యస్. భవనములో యిటీవలి ఎన్నికలు, ప్రజాస్వామ్యముపై వాటి ప్రభావము అనే విషయాన్ని గురించి జరిగిన గోష్ఠిలో పాల్గొంటూ చెప్పారు.

శ్రీ యస్ వి. అయ్యర్ సభకు అధ్యక్షత వహించారు. సంఘ అధ్యక్షులు శ్రీ ఆవుల సాంబశివరావు సభాసదులకు స్వాగతము యిచ్చారు

శ్రీ విశ్వనాథము, కాశ్మీర మంత్రి కళ్యాణసుందరరావు దేశములో స్వరాజ్యము వచ్చాక ఒకవిధమైన శూన్యత కనిపిస్తోందని, బోసుపోను ప్రతివిషయము పైన ప్రభుత్వ అజమాయిషీ పెరిగిపోవడము, న్యాయస్థానాల అధికారాన్ని కున్నా చుట్టడము జరుగుతోందనీ, యిది ప్రజాస్వామ్యము ఎట్లా అవుతుందనీ నియంతృత్వ ధోరణేనని అన్నారు. ఎన్నికల్లో పాలకపక్షమువారు అవలంభించిన అధ్యంతరకరమైన పద్ధతులను శ్రీ విశ్వనాథంగారు విమర్శించి హింసను ఉపయోగించినవాడు పెంగిన్ భాగా అవుతాడనీ, అవినీతికర పద్ధతులు అవలంభించి అధికారములోకి యిప్పుడు వస్తున్నారని ప్రజాస్వామ్యవాదికి సుధర భాషణము ఒకటి ముందు అలవడుతుందనీ అన్నారు. అధికారాన్ని స్వార్థానికి ఉపయోగించుకునే ధోరణి పోవాలనీ పరిఅయిన ప్రజాస్వామ్యము నేడు ఎన్నికలనే కుదుటినుంచి ఉత్తమప్రమాణాలతో ఏర్పడాలనీ చెప్పారు.

శ్రీ పెమ్మరాజు వెంకటరావురాజ్యాంగాన్ని సవరించి ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికలు జరిగినవనీ పాలకపక్షము వ్యక్తి స్వామ్యాన్ని తగ్గించి జక్రశ్రేయస్సు దృష్ట్యా సామ్యవాద వ్యవస్థను నెలకొల్ప యత్నిస్తోందనీఅన్నారు అధికారములోకి వచ్చిన పెద్దలు తప్పు దారిలోఉంటే, కాసనసభ్యులు తప్పులు చేస్తే వారిని దింపివేసే అధికారము నియోజకవర్గాలకున్నా రాజ్యాంగాన్ని సవరించుకోవచ్చునన్నారు. అయితేళ్ళ కోరికోసే యిప్పుడు ఓటర్లకు ఓటు విని యోగము చేసుకునే స్వేచ్ఛ ఉన్నదనీ వివిధపార్టీలవారు సమర్పించిన ఎన్నికల విధానాలను చూసి ప్రజలు అభ్యర్థులను ఎన్నుకుంటున్నారనీ అధికారపక్షము తప్పులుచేస్తే సరిదిద్ద గలిగిన బలమైన ప్రతిపక్షము గూడా అవసరమేనన్నారు. పదుపు పున్నవారికి అభ్యర్థుల యోగ్యతా యోగ్యతలనుగూర్చి తబ్బిబ్బు అవుతుంటే అక్షరజ్ఞానములేని వారి సంగతి చెప్పనవసరములేదనీ ప్రజలలో రాజకీయ చైతన్యమును వివిధ పక్షాలు పెంపొందించాలనీ కోరారు. అనుభవముపైన జరుగుతున్న పొరపాట్లను సరిదిద్దుకోవాలన్నారు. ఎన్నికల్లో గెలవడమే ప్రధానముగా పెట్టుకుంటున్నారనీ అందువల్ల అందుకు పొసుదాన భేద దండోపాయాలు ఉపయోగిస్తున్నారనీ కులముగూడా పైకి వస్తోందనీ అన్నారు. ఇది ఒక చెడుధోరణి అని చెప్పవచ్చు. ఈ సారి కాంగ్రెసును ప్రజలు అధికారములోకి పంపించారు. ఇన్నుముంలేని వారిని ఓడించారు నిరంకుశ ధోరణి కనిపిస్తే అట్టి పద్ధతులకు గోరీకట్టవచ్చునని ప్రజాస్వామ్యాన్ని జయప్రదము చేయడానికి అన్ని పక్షాలు పనిచేయాలనీ చెప్పారు.

శ్రీ యం. వి. శాస్త్రి: ఈ ఎన్నికలకు ప్రజాస్వామ్యానికి ఎక్కడా సంబంధము కనిపించదన్నారు అధికారపక్షము కులాన్ని ధనాన్ని అధికారాన్ని వినియోగించుకొని వచ్చిందనీ ప్రతిపక్షాన్ని పైకిరాకుండా నియంతృత్వ పద్ధతులన్నీ అవలంబించిందనీ ఆరోపించారు. ఈ రాష్ట్రములో ప్రశాంతముగా ఎన్నికలు జరిగినవనటం ఎత్తిదూరమనీ, కాంగ్రెసు వారు మ్యూనిస్టులు కలిసి యింకో ప్రతిపక్షము రాకుండా స్వతంత్రపక్షాన్ని నణచివేయ చూశారన్నారు. అయినా స్వతంత్రపార్టీ తగినన్ని స్థానాలు సంపాదించిందనీ ఎన్నికల్లో చాలాతీవ్రమైన ప్రచారం జరిగిందనీ అన్నారు కాంగ్రెస్ వారే పురికొల్పిన స్వతంత్రుల వర్గము ఒకటి తయారవడముదురదృష్టకరమనీ కొన్నాళ్ళయినా వారు వర్గము చెడకటి శ్రీ రామకృష్ణరాజు వర్గముతో కాంగ్రెసులో చేరిపోతే ఆశ్చర్యము లేదన్నారు. ప్రతిపక్షము తలఎత్తకుండా అధికారపక్షము శోకము చేసుకుంటోందనీ వారిని వారి పాలిటికి వదిలివేస్తేమంచిదనీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో అంతగొండితనము, దుర్వర్గత జాతీయము చేయబడినవనీ జమీందారులు, జాగీర్దారులు మళ్లీ తల ఎత్తుతున్నారనీ పంచాయతీ రాజ్యము పేరిట కాంగ్రెస్ నాయకులు నియంతృత్వాన్ని వికేంద్రీకరించారనీ అధికార వికేంద్రకరణ అనేది బూటకమనీ డా. ఎ. వి. నాగేశ్వరరావు వంటి పెద్దమనిషియైనటి ముందు భేదిత్తము జరిపి అల్లరిచేసిన రకము యిప్పుడు కాంగ్రెస్ నాయకులు అన్నారు. లంచ గొండితనము పొలక పర్గ ఆశ్రితపక్షపాతము పోతేనేగాని నిష్కల్మషమైన పాలన జరుగటానికి యత్నము గూడా హాస్యాస్పద మవుతుందన్నారు.

శ్రీ యస్. కె. ఆచార్య: ఈసారి ఆయా పక్షాలకు వచ్చిన ఓట్లకు పరిస్థానములో అభ్యర్థుల స్థానాలు దక్కకపోవటమే అధ్యక్షుల స్థానాలు దక్కకపోవటమే యిది వరకు అల్లా జరుగలేదనీ అన్నారు.

శ్రీ యస్. వి. అయ్యర్ ప్రజాస్వామ్యాన్ని జయప్రదము చేయడానికి ప్రజాస్వామ్య పక్షాలు కృషి చేయాలన్నారు.

శ్రీ కె. యల్. నరసింహారావు అభినందనలు తెలిపారు.

6-4-62
ఆంధ్ర సచిత్రవారపత్రికలో
ఫిలిం బాలట్:



నీరు ప్రవహించుటకు మరియు వాటిపై గల బండ్ల బాటలను మోయుటకు రెండు విధములుగా వుపయోగించు కల్వర్టులు అత్యధికపటుత్వమును, మన్నికకు కలిగియుండవలసియున్నవి.

కల్వర్టులు ఇంజనీర్లకు నేడు ఒక సమస్య కాదు ---

శాస్త్రీయనిలో నిపుణులు, శీఘ్రముగ పనిముగించుట ఇంజనీర్లకు ఒక సమస్య. అయితే హ్యూమ్ పైపులు వారికి తోడ్పడి అసమస్య తీర్చగలుగుచున్నవి. వారుచేయవలసినదల్లా సక్రమమైన వ్యాసములో గల హ్యూమ్ పైపులు రోడ్డుకు అడ్డముగా తగిన చోటులో అమర్చటం. ఒక దినంలో కల్వర్టులు పని పూర్తిచేయవచ్చును. అయినను అవి చాలతక్కువ ఖరీదుకలవి మరియు మితవ్యయం కలవి. భారత దేశమందంతటను, సిలోనులోనున్న మా ఫాక్టరీలలో అనేక సైజులలో లభించును.



రాజీనామా చేయడానికి ఫ్రాండ్ జే నిరాకరణ

అర్జెంటీనాలో కొత్త విషమస్థితి: సైనిక బందోబస్తు తీవ్రంగా ఏర్పాటు

బ్యూనస్ ఎయిర్స్, మార్చి 27 రాజ్యాంగం సరిగా పనిచేయాలంటే అధ్యక్షుడు ఫ్రాండిజీ రాజీనామా చేయాలని మధ్యవర్తి, మాజీ అధ్యక్షుడు అయిన జనరల్ యూజినియో అరంబురు ఇచ్చిన సలహాను ఫ్రాండిజీ ధిక్కరించారు. అసలు ఈ మధ్యవర్తిని అహ్వానించిందికూడా అధ్యక్షుడే.

ఫ్రాండిజీ నిర్ణయం విన్నవెంటనే సైనిక దళాల ప్రధాన అధిపతులు తమ తమ ప్రధాన కార్యస్థానాలకు వెళ్లిపోయారు బహుశః పైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకోవచ్చు

అధ్యక్షుడు నిర్ణయం వెలువడిన తరువాత 150 మంది రక్షకభటులు గ్రెనెడ్లు, మరణపాశములతో సహా అధ్యక్షుడి భవనం చుట్టూ కవాతు తిరగడం మొదలెట్టారు.

'నేను రాజీనామా చెయ్యలేదు' 'చెయ్యబోను' అని ఫ్రాండిజీ స్పష్టంగా చెప్పారు ఆయన మధ్యవర్తిసలహా పాటించలేదని, దేశభక్తి ప్రదర్శించలేదని కనుక పదవినుంచి తొలగించవలసిందని కాబ్లలానికి ఒక సందేశాన్ని మూడవడివిజన్ సేనాని ఫ్రాండ్లిన్‌రావన్ పంపించారు.

రిపబ్లిక్ ప్రసూదాబవస్థలో చిక్కుకున్నదని జనరల్ అరంబురు ఒక హెచ్చరిక చేశారు

ఫ్రాండిజీ మంత్రులు 8 మంది నిన్న ప్రమాణం స్వీకరించారు.

గంటల పంచాంగం

శ్రీ శ్లవనామ సం॥ ఫాల్గుణ బ॥ అష్టమి 1962 సం॥ మార్చి 29 గురువారం గు॥ అష్టమి రా. 9-17; మూల ఉ. 7-23; శేష వర్జ్యం ఉ. 7-23కు; వర్జ్యం సా. 4-49 ల 6-24 కు.

బ॥ నవమి మార్చి 30 శుక్రవారం శు॥ నవమి సా. 7-48; పూర్వాషాఢ ఉ. 6-59; ఉత్తరాషాఢ తె 5-56 వర్జ్యం ప. 2-38 ల 4-9 కు.

ఆంధ్రపత్రిక

ఒడుపేయని యొడరించిన
కకకక యుపాయము తన మనంబున కగు కా
పొడంబన వని చేయుటనికి
పకారుణము పరమధర్మపథమును శ్రేష్ఠన్.
(మహాభారతము)

శ్రీ శ్లవనామ సం॥ ఫాల్గుణ బ॥ అష్టమి
గురువారం

ప్రత్యేక రైల్వే మండలం

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వేమండలం ఏర్పాటు కావాలనే కోరిక ఇప్పటిది కాదు; చాలాకాలం నుంచి వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం మీద కేంద్ర ప్రభుత్వానికి, అందులోను రైల్వేశాఖకు నచ్చచెప్ప లేక పోవడం వల్లనే దీని ఏర్పాటును ఎప్పటికప్పుడు తిరస్కరించడం జరుగుతున్నది. ఇప్పుడు తిరిగి మరోసారి పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ సభ్యులు ఈ విషయమై అభ్యర్థన చేయగా రైల్వేల ఉపమంత్రి శ్రీ పి నవాజ్ ఖాన్ తిరస్కరించారు.

రైల్వే పాలన దేశంలో అడొకదర్బారుగా సాగుతున్నది. పలుకుబడిగల రాష్ట్రాలకు అన్ని సౌకర్యాలు సమకూర్చబడుతున్నాయి; అది లేని రాష్ట్రాలను అనాదరణతో చూడడం జరుగుతున్నది. ఇప్పటికి రెండు ప్రణాళికల కాలం గడచినా ఆంధ్రప్రదేశ్ రైల్వే అవసరాలను ప్రణాళికా సంఘంగాని, కేంద్ర ప్రభుత్వంగాని, రైల్వే బోర్డు, రైల్వే శాఖలుగాని గుర్తించలేదు. విదేశాలనుంచి రైల్వేల అభివృద్ధికి తెస్తున్న ధనాన్ని ఇంకా రైల్వేల వల్ల వస్తున్న లాభరూపమైన ఆర్జనను అన్ని రాష్ట్రాలమీద సమంగా కేటాయించక కొన్ని రాష్ట్రాలలో మాత్రమే ప్రత్యేకంగా ఖర్చు పెట్టడం జరుగుతున్నది. ఈ ప్రణాళికా పద్ధతి అభివృద్ధి ప్రారంభమైన తర్వాత దక్షిణ రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్‌ను చూస్తున్నంత చిన్నచూపులో మరేరాష్ట్రాన్ని చూడడంలేదు.

కొత్త రైలుమార్గాల మాట ఎట్లావున్నా, రాష్ట్రం యొక్క వ్యాపారం మొదలైన అవసరాలను పురస్కరించుకొని వేరే ఒక రైల్వే మండలాన్నైనా ప్రవేశపెడితే బలసీమలని అర్థిస్తే దానికి దిక్కూమొక్కూ లేదు. పరిగడా కేంద్రంలో అధికారంలో వున్నవారు ఈ ప్రత్యేక మండలం అవసరంలేదని త్రోసిపేస్తున్నారు. అంతేగాని ఈ ఈ మండలాన్ని ఏర్పాటు చేస్తే వచ్చే నష్టం ఏమిటో సూత్రం చెప్పడం లేదు. అధికార వికేంద్రీకరణం మొదలైన పరబుర్లు చెప్పడమేగాని, అది ఆచరణలో ఎక్కడా కన్పించడం లేదు. ఇప్పుడు నాలుగు రాష్ట్రాలకు కలిపి ఒక్కటిగావున్న దక్షిణ మండలాన్ని విభజించి రెండు మండలాలుగా చేస్తే ఏర్పడగల సౌలభ్యం ఇది ఒక్క మండలంగా వున్నందువల్ల ఎన్నటికీ కల్గదు. పైగా ఇందులో ప్రాంతీయాభిమానాలు మొదలైనవి కూడా ఇప్పుడు పనిచేస్తున్నాయి. వాగన్‌లు కేటాయింపు విషయంలో ఇంకా సౌకర్యాలను కల్పించడం విషయంలో చాలా తబ్బీల్లు జరుగుతున్నాయి. అంటే, తూరకం ఏకమండలంవల్ల అందులో కొన్ని రాష్ట్రాలు మాత్రమే బాగుపడటం, కొన్ని రాష్ట్రాలు దెబ్బతినడం జరుగుతున్నది.

ముఖ్యంగా ఏదో ఒక మండలంలో గాక మూడు, అంతకు మించిన మండలాల ఆధిపత్యానికి లొంగి వ్యవహారాన్ని నడుపుకుంటూ వుండవలసిన అవసరం పట్టి, ఆంధ్ర ప్రదేశ్ వంటి రాష్ట్రాల అవస్థ అన్ని విధాలుగా అగమ్యంగా వుంటున్నది. ఇట్లా వుండటం జాతీయైక్యతకు ఒకచిహ్నంగా భావించేవాళ్లు కూడా లేక పోలేదు. కాని వ్యాపారము, వ్యాపారస్థుల సౌకర్యము మొదలైన వాటికిన్నీ, ఈ సిద్ధాంతాలకున్నూ ఎంత మాత్రం సంబంధంలేదు.

పరిస్థితులు ఇట్లా వుండగా ముఖ్యమంత్రి కొత్తగూడెం-విశాఖపట్నం రైలుమార్గాలు సాధించివేద్దామని అంటున్నారు. అది నిజంగా సంతోషించవలసిన విషయమే. ఎప్పుడో దానిని వారు సాధించినప్పుడున్నూ అది ఆమలు జరుగుతుందని నమ్మకం కుదిరినప్పుడున్నూ. కాని రైల్వేల అధిపతుల యోచనలబట్టిగాని, ప్రణాళికా సంఘం ఆలోచనలను బట్టిగాని ఇది ఈ మూడో ప్రణాళికలో కాదుగదా నాల్గు, ఐదు ప్రణాళికల నాటికి కూడా సాధ్యమయ్యేట్టుగా కన్పించడం లేదు. మూడో ప్రణాళికకని మూడు క్రొత్త రైలుమార్గాలను కేటాయిస్తే అందులో ఒక్కటికూడా ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించలేదు. ఈ రాష్ట్రంలో చెప్పుకోదగిన పరిశ్రమలు లేవు గనుక అట్లా చెప్పుకోతగిన పరిశ్రమలను నెలకొల్పే యోచనకూడా ప్రణాళికా సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి ఉన్నట్లు కన్పించడం లేదుగనుక, మరి ఆ పరిశ్రమలు లేకపోతే క్రొత్త రైల్వే మార్గాలు కేటాయింప బడవు గనుక మన ఆశలు ఆశలుగానే వుండిపోతాయి.

అందువల్ల, క్రొత్త రైలు మార్గాలకోసం ప్రయత్నిస్తూనే అంతకంటే ముందు ప్రత్యేక రైల్వే మండలాన్ని సాధించుకోగల్గితే అప్పటికి మనం ఒక ఘన కార్యాన్ని సాధించినట్లే అవుతుంది. ప్రత్యేక మండలం ఏర్పడనంతవరకూ మనరాష్ట్ర వ్యాపారం, మనరాష్ట్రం అభివృద్ధి చింపిన విస్తరివలుగానే వుంటాయి.

మైసూరు గవర్నర్ జయచామరాజ్

మరో ఏడాది గడువు కోడిగింపు

బెంగుళూరు, మార్చి 27: మైసూరు గవర్నరు జయచామరాజ వడియార్ పదవీకాలమును ఏప్రిల్ 15 నుండి సంవత్సరము పొడిగిస్తున్నట్లు తెలుస్తున్నది.

అయితే శ్రీ జయచామరాజ వడియార్ త్వరలో ప్రసంగ పర్యటనకు యూరప్ వెళ్లనున్నారు. అప్పుడు శ్రీ మంగళవారి పట్టాభిరామ శాస్త్రి గవర్నరుగా నియమించవచ్చును.

ముఖ్యమంత్రి శ్రీ కాంతి ఢిల్లీనుండి తిరిగివచ్చిన అనంతరము నేటి సాయంత్రము మాండ్యా లోని తమ అనుయాయులను కలుసుకున్నారు. అక్కడ ఏర్పడిన పరిస్థితులపూర్తి కూడా అధిష్ఠాన వర్గముతో జరిపిన సంప్రదింపులను వివరించారు.



విజయవాడ డ్రైనేజి, నీటి సరఫరా పథకాల అమలులో జాగు

విచారణసంఘాలను నియమించాలని కమ్యూనిస్ట్ సభ్యుడు పోతరాజు విజ్ఞప్తి

45 లక్షలు ఖర్చుపెట్టినా ఫలితంశూన్యమని విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 28:

విజయవాడ పట్టణ నీటిసరఫరా, మురుగునీటి పథకాల విషాద చరిత్రను కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ తమ్మిన పోతరాజు నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అత్యంతవిపులముగా వివరించారు.

ఈ రెండు ప్రధాన పథకాల పేరుతో లక్షలరూపాయలు దుర్వినియోగము జరిగిందనీ కాని ఫలితము మాత్రము శూన్యమనీ, ప్రభుత్వము ఒక విచారణ సంఘము నియమించి దుర్వినియోగానికీ, బాధ్యులైన వారిపై తగు చర్య తీసుకోవాలనీ ఆయన అభ్యర్థించారు.

శాసనసభలో 1962-63 ఆర్థిక పంచవర్షపు తాత్కాలిక బడ్జెట్టుపై జరిగిన అభిరుచిలో చర్చలో పాల్గొంటూ శ్రీ పోతరాజు ఇలా అన్నారు:

"విజయవాడ జనాభా బాదాపు మూడు లక్షలు. కాని ఇందులో ఒక లక్షమంది మాత్రమే 'పరిశుద్ధమైన నీరు సరఫరా లభిస్తోంది. మిగిలిన రెండు లక్షలమందికి మంచినీటికోసము బావా అగచాట్లు పడుతున్నారు.

పైలట్ పథకం

"విజయవాడ నీటి సరఫరాకోసము 1956 లో 'కృష్ణలంక పైలట్ పథకం' అంటూ ఒకటి ప్రారంభించారు. దీనికి రు 75 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. దీని అమలు ప్రజారోగ్యశాఖ వారికి అప్పగించారు. ఈ శాఖలోవున్న 'అపర భగీరథులు' ఈ అయిదేళ్లలోను ఘోర తపస్సుచేసి గొట్టపుబావులు కొన్ని త్రవ్వి ఒక్కొక్క బావినుండి నిమిషానికి 4800 గాలనుల మంచినీరు సరఫరా అవుతుందనీ, తద్వారా విజయవాడనుంచి నీటి సరఫరా సమస్య శాశ్వతముగా పరిష్కార మవుతుందనీ ధీమాగా చెప్పారు. కాని అయిదేళ్ళ తరువాత ఈబావులు కాస్తే నిమిషానికి 1200 గాలనులకంటే ఎక్కువ నీరు లభించదనీ, అదికూడా 30 హార్సుపవర్ గల పంపుసెట్టులు నెలకొల్పవలసి వుందనీ అంటున్నారు. ఈ పథకానికి ఇంతవరకు ఆ కోటి లక్షలు ఖర్చుపెట్టారు. కాని ఫలితము మాత్రము శూన్యము. ఈ విషాద పరిస్థితికి కారణాలు ఏమిటో ఇంతవరకు కుర్చీనిలోగము కొనడానికి బాధ్యులెవరో విచారించడానికి ప్రభుత్వము ఒక విచారణ సంఘాన్ని వేయాలని కోరుతున్నాను.

ఇటీవల మూడు నెలలక్రిందట విజయవాడ మునిసిపాలిటీ తొర్రపతి కొన్ని కొన్ని గొట్టపుబావులను ప్రయోగాత్మకముగా త్రవ్వించింది. ఒక్కొక్క బావినుండి రోజుకు 1800 గాలనుల నీరు లభిస్తుందని అంచనా. అరు బావులు త్రవ్వితే రూ॥ 30 లక్షల గాలనుల నీరు లభిస్తుంది. ఈ పథకము అమలు చేస్తే విజయవాడ నీటిసమస్య పరిష్కారమవుతుందని ప్రభుత్వము ఇందుకు అంగీకరించాలని అర్థిస్తున్నాను."

డ్రైనేజి వ్యవహారం

అల్లాగే విజయవాడ మురుగునీటి పథకము పరిస్థితికూడా విషాదకరముగా పరిణమించింది. దీనికి రు 78 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. గోతులు త్రవ్వారు. అంతే తరువాత పనిజరుగలేదు గదా ఈ గోతులవల్ల ప్రజలకు ప్రమాదాలు కూడా సంభవించినవి. ఒక వ్యక్తికూడా ఈ గోతిలో పడి మరణించాడు. ఇంతవరకు ఈ పథకముపై బాదాపు రు 20 లక్షలు ఖర్చు అయినాయి. ఇప్పుడు అధికారులు కక్కులు తెరచి పట్నంలో సమృద్ధిగా నీరులేదనీ మురుగునీటి పథకమే అమలుజరపడము దుస్థితిని గురించి వారంటారు. అందువల్ల ప్రస్తుతానికి ఈ పథకము అమలు జరపడము కాయి దాకే మంటున్నారు. ఇంతకంటె దారుణమైన విషయం మరొకటిలేదు. ప్రభుత్వము ఈ విషయము గూడా విచారణ చేసి ఇందుకు బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలి.

తరకట్టు సమస్య

విజయవాడకు సంబంధించిందే మరొక ప్రధాన సమస్య వున్నది. అది కృష్ణలంక చుట్టూ కరకట్ట నిర్మాణము 1949 సంవత్సరమునుండి కేటి కరకట్ట కృష్ణలంక కాలువలు కృష్ణానది మధ్యలవల్ల జాలాలు అగచాట్లు పడుతున్నారు.

పమిషీ, మద్రాస్ రాష్ట్రములోని 1946 లో ఈ పథకము కోసము రు 8 లక్షలు మంజూరు చేశారు. పనిమాత్రము జరుగలేదు!

ప్రభుత్వము ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యానికి విసుగు చెంది గజానికిరూపాయి చొప్పున విరాళము ఇస్తామని కృష్ణలంక వాసులు ముందుకు వచ్చారు. పురపాలక సంఘం అభినందించింది. కాని ప్రభుత్వము అంగీకరించలేదు.

ఈ పథకము 1959 లో ప్రభుత్వమే అప్పు ఇస్తామన్నది కాని ఫలితము శూన్యము. తరువాతి పురపాలక సంఘాన్నే ఋణము తెచ్చుకోమన్నది ప్రభుత్వము. కాని అల్లా చేయడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతి ఇవ్వలేదు. ఇంత గ్రంథము జరిగాక ప్రభుత్వము మళ్ళీ ఈ పథకము, ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో, అమలు ఈ పథకము ఎల్లా అమలు జరపాలో పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించిందని వార్త. ఇది దారుణమైన విషయం. 18 ఏళ్లు తరువాతి మళ్లీ ఈ సమస్య మొదటికే రావడము చాలా బాధ్యాస్పదము.

అందువల్ల ప్రభుత్వము ఇప్పటికైనా ప్రధాన నగరము విజయవాడకు సంబంధించిన డ్రైనేజి పథకాలను కాలనిలుంబకతేకుండా అమలు చేయాలి.

బడ్జెట్‌పై 27-న జరిగిన చర్చలో ఈ క్రింది విషయాలు వచ్చాయి.

శ్రీ సుల్తాన్ సలాబుద్దీన్ (జనసంఘ్): జంటనగరాల్లోని నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలని కొత్త పన్నులవల్ల ప్రజల బాధలు పెరుగగలవని అన్నారు.

శ్రీ పోతులు గున్నయ్య (కాంగ్రెసు) ఆర్థికమంత్రి ప్రతిపాదించిన బడ్జెటు బ్రహ్మాండముగా ఉన్నదని, అదనపు పన్నులు వేసేముందు వున్న వాణిజ్య పన్నులు సరిగా వసూలు చేసుకోవాలని రైతులపైన భారము పెరుగరాదని చెప్పారు.

శ్రీ పిత్రజయరాజు (కాంగ్రెసు) అహోబిలం దేవస్థానము అభివృద్ధికి, యాత్రికులకు అధిక సౌకర్యాలకు చర్య తీసుకోవాలన్నారు. శ్రీ ఎ. గురునాథ రెడ్డి (కమ్యూనిస్టు) గ్రామాల్లో విద్యుచ్ఛక్తిని అధికముగా సరఫరా చేయాలన్నారు.

శ్రీ యతిరాజారావు (పోలిటికల్) కరంగల్లుజిల్లాలోను, మానుకోట నియోజక వర్గములోను ఎన్నికల్లో పోలీసుల జోక్యము విపరీతముగా జరిగిందన్నారు. రేపటికే జిల్లాలో ఫలితాలు భిన్నంగా వుండేవనడానికి సందేహం లేదన్నారు.

శ్రీ గోపి గంగారెడ్డి తెనుగు పిల్లలు ఎక్కువగావున్న పరిహద్దు ప్రాంతాల పాఠశాలల్లో మరాఠీ ఉపాధ్యాయులను నియమించే పద్ధతి మార్చాలని కోరారు.

శ్రీ కె. మూరారెడ్డి (స్వతంత్ర) వెనుకబడిన కడప రాజంపేట ప్రాంతాలను ముందుకు తీసుకురావడానికి తగు సౌకర్యాలన్నీ ప్రభుత్వము చేయాలని సూచించారు.

శ్రీ అల్లూరి బాపిరాజు (కాంగ్రెసు) గోదావరినీరు కొవ్వూరు మున్నగు తీరాలూ కాలువలకు ఉపయోగించేందుకు గూటాల, పెండ్యాల పంపింగ్ స్కీములను అమలు చేయాలన్నారు. మెట్టకాలువకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలన్నారు తమ జిల్లాలో కాంగ్రెసువారు అశ్రద్ధలు చేసినట్లు ఒక కమ్యూనిస్టు సభ్యుడు ఆరోపించారనీ, తాము ఈ విషయాన్ని విస్పష్టీకరించానికి పదిలిపెట్టటానికి సిద్ధమనీ, ఈ సందర్భములో తాము రాజీనామా నిత్య సిద్ధమనీ, ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య గూడా సిద్ధమా అని ప్రశ్నించారు.

శ్రీ గంటూరు భావయ్య (కమ్యూనిస్టు): "ఆ సంఘము నిష్పక్షపాతమైన న్యాయవిచారణ జరిగితే తాము సిద్ధమే వన్నారు.

పభాపతి ఇటువంటి సవాళ్లు ప్రతి సవాళ్లు కూడవని చెప్పారు.

శ్రీ పి. పరమేశ్వర రెడ్డి (కాంగ్రెసు) ముంచి పరిశ్రమలు వున్న అదిలాబాద్ జిల్లాలో రాష్ట్రాల భాగ చేయించాలని అదిలాబాద్ నిర్మల్ పట్టణాల ప్రజా వస్తువులను వృద్ధి చేయాలని విన్నవించారు.

శ్రీ పి. విఠల్ రెడి (కమ్యూనిస్టు) మెదకుజిల్లాలో పాడుపడిన చెరువులను బాగుచేయించాలని కోరారు. శ్రీ గంటి కామయ్య (కాంగ్రెసు) కోరంగి తుంగపను బాగుచేయించాలని, పామర్రు కోటలో రైల్వేలైనుపై ఓవరుబ్రిడ్జి కట్టించాలని కోరారు. శ్రీ పేట్ బాపయ్య (కాంగ్రెసు) తిరువూరు తాలూకా రాయలసీమకన్న వెనుకబడిన ప్రాంతమని అక్కడి ప్రజల స్థితి బాగు చేయాలని, రాష్ట్రాలు పునర్వ్యవస్థీకరించేటప్పుడు భక్కగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ అత్తులూరి పర్వతరావు యస్.జి.ఓ. లు గ్రామాధికారుల పబ్లైక్ కోర్కెలను తీర్చడానికి తగ్గ తీసుకోవాలన్నారు.

డాక్టర్ కె. కామన్న (కాంగ్రెసు) మరాఠాల్ కొండల్లో జీవన ప్రమాణాన్ని పెంచడానికి తగిన జీవన సౌకర్యాలు కల్పించాలని, అత్యంపేట ప్రాంతాలలో ప్రజలకు తగిన వ్యవసాయాది సౌకర్యాలు చేకూర్చాలని యోచించారు.

బొగ్గు, విద్యుచ్ఛక్తి, రవాణాలకొరత తీర్చకపోతే ప్రణాళిక లక్ష్యాలు సాధ్యంకావు

పారిశ్రామికుల హెచ్చరిక: కొత్తపరిశ్రమలకు లైసెన్సులు తగ్గించాలని సూచన

న్యూఢిల్లీ, మార్చి 27:

దేశంలో రవాణా, బొగ్గు, విద్యుచ్ఛక్తి కొరతల నివారణకు ధైర్యంగా కొన్ని చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రధాన వాణిజ్య పరిశ్రమల మండలుల అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమల కేంద్ర సలహామండలి సమావేశంలో మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి, రవాణాలకు ఎక్కువ కేటాయింపులుచేసి, సమృద్ధిగా మేలురకం బొగ్గు సరఫరా చేయకపోతే, ఉత్పత్తి దెబ్బతిని, తృతీయ ప్రణాళికలక్ష్యాలు సాధించడంలో విఫలం కావచ్చని హెచ్చరించారు.

క్రొత్త పరిశ్రమలకు లైసెన్సు లివ్వడం తగ్గించాలని ముడిపదార్థాలు, విద్యుచ్ఛక్తి, రవాణా, కొత్తకార్యాలు లభించగలవని ప్రభుత్వానికి తోడ్పడే క్రొత్త లైసెన్సు నివ్వరాదని శ్రీ కె. ఆర్. డి. తాతా సూచించారు.

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి ప్రసంగిస్తూ కొన్ని రంగాలలో కొరతలను ఏర్పడినందున తృతీయ ప్రణాళిక లక్ష్యాలు సాధించడం కష్టమవుతున్నదని అంగీకరించారు. లోపాల సవరణకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. ప్రణాళిక మార్పులకు పరిశ్రమల గనుక రవాణా, విద్యుచ్ఛక్తిలకు అవసరమయితే ఎక్కువ కేటాయింపులు చేయించగలమని హామీ నిచ్చారు. అప్పుడప్పుడు ఈ కేటాయింపులను సమీక్షిస్తూనే వున్నామని వివరించారు.

పరిశ్రమల స్థాపన విషయంలో నెమ్మదిగా వ్యవహరించాలన్న శ్రీ తాతా సూచనను శ్రీ రెడ్డి, శ్రీ మనూభాయిషా, వ్యతిరేకించారు. చిక్కులున్నా ప్రభుత్వం ఈ విషయంలో ముందుకు పోగలదని, పారిశ్రామికవేత్తలు అప్పుడప్పుడు కొరతలు పంథిని నే ఏదోవిధంగా తాత్కాలికంగా పరిష్కరించుకోవాలని అంతేగాని నెమ్మదిగా పోతే, ఎక్కడ నుంచిబయలుదేరి అక్కడే వుండిపోయే స్థితివిర్పడగలదని శ్రీ పి హెచ్చరించారు.

ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ టి. యస్. సింగ్ మాట్లాడుతూ తృతీయ ప్రణాళికకాలంలో కొన్ని ఇబ్బందులు, చిక్కులు రాగలవని ప్రణాళికా సంఘంముందే గుర్తించి వున్నదని, అయినా ఈ కొరతలు ఎక్కువై ప్రతిష్టంభన తెచ్చిపెట్టేందుకు తయారుగాకుండా వున్నంతలో జాగ్రత్త వహించగలదని హామీనిచ్చారు. బొగ్గు, ఉక్కు, సిమెంటు రవాణాకు ప్రాముఖ్యం ఇస్తున్నామని చెప్పారు. రైల్వేల కేటాయింపు రు 120 కోట్లు పెంచారని, సత్వర రవాణాకుగాను అనేక డీజిల్ ఇంజన్లకోసం కేరం ఇచ్చివున్నారని తెలియజేశారు. ఆదివారాలవాడు బొగ్గు ఎక్కించడంలో రైల్వేలకు పారిశ్రామికవేత్తలు సహకారం ఇవ్వాలని కోరారు. ఎక్కువ కేటాయింపులవల్ల పన్నుల భారం పెరుగుతుందని హెచ్చరించారు.

రైల్వేబోర్డు ఛైయిర్మన్ శ్రీ కర్నల్ సింగ్ ప్రసంగిస్తూ రవాణా పరిస్థితి గురించి అంతా ఖంగారు పడకవద్దని పారిశ్రామికవేత్తలను కోరారు. ఇందువల్ల విదేశీ పెట్టుబడిదారులు వాడలిపోతారని సూచించారు.

రోడ్డు రవాణాను మరింతగా ప్రోత్సహించాలని శ్రీ టి. యస్. కృష్ణప్పా కోరారు. శ్రీ యస్. డి. పాణ్డుకార్, శ్రీ పి. యం. త్రివేది ప్రసంగించారు. ప్రభుత్వ పారిశ్రామిక విధానానికి విరుద్ధం కావంతవరకు ధరఖాస్తులను పరిశీలించగలమని శ్రీ త్రివేది హామీనిచ్చారు. తృతీయ ప్రణాళికకాలం ఆఖరుకు 187 మిలియన్ కి. వా. విద్యుచ్ఛక్తి వుత్పత్తి అయ్యేలాగున ప్రణాళికాసంఘం తగుశ్రద్ధ కనిపెడుతుందని తెలిపారు.

మహారాజాల భరణాలు

భూపేష్‌గుప్త విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 26: నూతన ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ సూత్రాలకు భంగకరంగా ప్రభుత్వంనుంచి పుచ్చుకున్న భరణాలను మాజీ మహారాజాలు ఒక అభివృద్ధినిరోధక రాజకీయపార్టీని శక్తివంతం చేసేందుకు వినియోగిస్తున్నారని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడు రాజ్యసభలో ఆరోపించారు.

1961-62 ఆర్థికసంవత్సరపు భర్తీకాని భరణాలకు రు. 115 89 కోట్లు కేటాయింపుల బిల్లుపై జరిగిన చర్చలో శ్రీ గుప్తా మాట్లాడారు. ఈ కేటాయింపులలో రు. 86,000 లు భరణాలకు విడదీశారు.

ఈ మాజీ మహారాజాలు యిచ్చిన ఆర్థిక సహాయం అపరాగా కొన్ని రాష్ట్రాలలో పచ్చి అభివృద్ధినిరోధక శక్తి అయిన స్వతంత్రపార్టీకి బాగా బలం చేకూరిందనీ, ఇటువంటి అభివృద్ధి నిరోధకతత్వం బలపడేందుకు ప్రజల సొమ్మును మహారాజాలకు భరణంగా యివ్వడానికి తాము ఒప్పుకోవేది లేదని శ్రీ గుప్తా అన్నారు.

శ్రీమతి కౌరాడీ భారతపర్యటన గురించి ప్రస్తావిస్తూ, అమెరికన్ అధ్యక్షుని పతికి భారతప్రభుత్వం పౌర టూరిస్టు ఏజంటుగా తయారయిందని, ఈ దేశంలో పర్యటించిన 9 రోజుల్లోను ఆమె అయిదురోజాలు మహారాజులతోనే గడిపిందని జైపూర్‌లో 26 గంటలసేపు మహారాజులు ఏర్పాటు చేసిన డిన్నర్లకు, పార్టీలకు హాజరయిందని, ముఖ్యమంత్రి గాని, విదేశాంగశాఖ అధికారులుగాని ఆమెకు లభ్యమవ్వాలని తాము ఒప్పుకోవేది లేదని శ్రీ గుప్తా అన్నారు.

శ్రీమతి కౌరాడీ భారతపర్యటన గురించి ప్రస్తావిస్తూ, అమెరికన్ అధ్యక్షుని పతికి భారతప్రభుత్వం పౌర టూరిస్టు ఏజంటుగా తయారయిందని, ఈ దేశంలో పర్యటించిన 9 రోజుల్లోను ఆమె అయిదురోజాలు మహారాజులతోనే గడిపిందని జైపూర్‌లో 26 గంటలసేపు మహారాజులు ఏర్పాటు చేసిన డిన్నర్లకు, పార్టీలకు హాజరయిందని, ముఖ్యమంత్రి గాని, విదేశాంగశాఖ అధికారులుగాని ఆమెకు లభ్యమవ్వాలని తాము ఒప్పుకోవేది లేదని శ్రీ గుప్తా అన్నారు.

రేపటి కాంగ్రెసు భారతపర్యటన గురించి ప్రస్తావిస్తూ, అమెరికన్ అధ్యక్షుని పతికి భారతప్రభుత్వం పౌర టూరిస్టు ఏజంటుగా తయారయిందని, ఈ దేశంలో పర్యటించిన 9 రోజుల్లోను ఆమె అయిదురోజాలు మహారాజులతోనే గడిపిందని జైపూర్‌లో 26 గంటలసేపు మహారాజులు ఏర్పాటు చేసిన డిన్నర్లకు, పార్టీలకు హాజరయిందని, ముఖ్యమంత్రి గాని, విదేశాంగశాఖ అధికారులుగాని ఆమెకు లభ్యమవ్వాలని తాము ఒప్పుకోవేది లేదని శ్రీ గుప్తా అన్నారు.

శ్రీ శేషభద్రయాజి (కాం) భరణాల విషయం పునరాలోచించాలని కోరారు.

దేవస్థానాలశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. చాతార్ మధ్యలో కల్పించుకొని భరణాల విషయంలో రాజ్యాంగ మిచ్చిన హామీని మనము గౌరవించక తప్పదని చెప్పారు.

ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా చట్టపరమైనదూ మన్నూ, మహారాజుల పెట్టుబడిమీంచి వచ్చే ఆదాయం ప్రభుత్వం మినహాయించలేదని జల్లడించారు.

తొగుర్పేట ప్రాజెక్టు

ఆర్యా, కడప జిల్లా రాజంపేట తాలూకా రాజంపేటకు సుమారు పదిమైళ్ల దూరమున "తొగురుపేట ప్రాజెక్టు" లేక "పెద్దేరు రిజర్వాయర్"ను మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చి, ప్రాథమిక పనులకుగాను రూ. 8 లక్షలు మంజూరు చేశారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలయ్యగారు పదిరుప్రాజెక్టులకు శంకుస్థాపనోత్సవము చేసినారు. కాని ఇంతవరకు పనినిమాత్రము ప్రారంభించలేదని ప్రజలు చాలా విచారిస్తున్నారు. పదరు ప్రాజెక్టు అమలు జరిపే విషయములో రాజంపేట తాలూకాలోని రాజంపేట, మన్నూరు, సుందరపల్లె, పులపుత్తూరు, పొటూరు, మామిడిపల్లె, చెర్లోపల్లె, బ్రాహ్మణపల్లె, పోలి, సీతారాంపురం, మొదలగు గ్రామాలలోని బంజరు భూములు అయా గ్రామాలలోని భూమిలేని పేదవారికి, హరిజనులకు పట్టాలిచ్చుటకు వారివారి దరఖాస్తులు సిద్ధమైనప్పటికి ఇంకను ఎవ్వరికి కూడా పట్టాలు ఇవ్వలేదు. కారణం పదరు ప్రాజెక్టు నిర్మాణము నిర్ధారణ అనంతరకు పట్టాలిచ్చుట నిలచిపోయినట్లు స్థానిక అధికారుల ద్వారా తెలియచున్నది. అందువలన పై గ్రామాలలోని పేదప్రజలు, హరిజనులు బంజరు పట్టా పొందే విషయములో చాలా ఆశాభంగముపొంది యున్నారు. కాన పై ప్రాజెక్టు అమలు జరుపబడినను, లేక పోయినను పట్టా పొందుటకు సిద్ధముగా నున్న ధరఖాస్తు దారులకు పట్టాలు మంజూరు చేయునట్లుగా తగు జీవోలు జారీ చేయవలసిందిగా "జిల్లా కలెక్టరు బాబులు త్రివిధము కొని బంజరు భూమి యాంత్రికముతో పాటు తమ వ్యక్తిగతముగా తెలియగలరని మనవి చేస్తున్నాను.

—ముద్దల రామమూర్తి,
(అధ్యక్షుడు,
తాలూకా హరిజన సేవక సంఘం),
(రాజంపేట.)

* * *

దగ్గుబాడుకాల్వ నిర్మాణం

ఆర్యా, రైతులనుండి అప్పు తీసుకొనడానికి అనువైన పట్టాన్ని ప్రకటించి, దగ్గుబాడుకాల్వ నిర్మాణమునకు పూనుకొనుట్కి, ప్రణాళికా పథకాలలో, 20 లక్షల రూపాయిలను కూడ లోగడ ప్రభుత్వం కేటాయించింది. అట్టి పట్టానికి తగు అనుమతి తెలియజేయ కలనిండిగా చాలకాలంక్రిందటే, అప్పటి రైతులు కోరబడియున్నారు. ఆకాల్వ ఆయకట్టు క్రింద కొచ్చిన భూమిలో కొంతభాగం రబిటి సేల కావడంతో, ఆ భూమిపై పండించిన పర్టీలియా పుగాకుకు, కొనడానికి కంపెనీ నిరాకరిస్తున్నది. ఈ పరిస్థితులలో ఆ భూమిని పల్లపు పొలములనికి తేవడం తప్పనిసరి కూర్చలేదు. ఆ విధంగా ఒక లక్షన్నర యకరాల పొగాకు నీరు లభించడమేకాక 50 గ్రామాలలో ప్రజలు త్రాగడానికి గల నీటి రొద్దడికూడ తొలగి, అప్పటి రైతాంగానికి శాశ్వత ప్రయోజనం కలుగుతుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే దగ్గుబాడుకాల్వ ప్రాంతభాగానికి తక్షణం తగు చర్య తీసుకోవాలి.

(నిడుదవోలు) —ప్రగడ కోటయ్య

* * *

కడపజిల్లా నీటివసరులు

ఆర్యా, కడపజిల్లా బద్వేలు, సిద్ధవటము, రాజంపేట, రాయచోటి తాలూకాలు, కడప తాలూకాలో కొంత పూర్తిగా మెట్ట ప్రాంతాలు. ప్రభుత్వం నిర్మించిన పెద్ద ప్రాజెక్టులవల్ల వీటికి మహాత్మం జరుగదు. చిన్న నీటివసరులు మాత్రమే వీటికి ఆధారము. వీటికి సంబంధించిన పరిశీలనలు, పరిశోధనలు, సుంకాలు వగైరాలు వివిధ దశలలో వున్నాయి. మొత్తంమీద పనులు అరగడానికి ఆలస్యం జరుగుతూవుంది. కొత్త ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. కె. సుబ్బారెడ్డి రైతు శ్రేయోభిలాషికనక వినివిన్నవరితిం చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మెట్ట ప్రాంతాలలో జలాధారము లతోపాటు విద్యుత్ సదుపాయాలు కూడా అవసరం. ఇందుక

విశాఖ డ్రైడాక్ త్వరలో ప్రారంభం

పరిపాలన సంబంధమైన మంజూరు పంపినట్లు లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28 :

విశాఖ డ్రైడాక్ నిర్మాణం విషయంలో 269 లక్షల నవరణ అంచనాకు - పరిపాలన శాస్త్రీయ ప్రభుత్వం ఆమోదించి, ఆ సంగతి హిందూస్థాన్ షిప్‌యార్డ్ (లిమిటెడ్) కు వెనకే తెలపడమైనదని ఇవాళ లోక్‌సభలో రవాణాశాఖ సహాయ మంత్రి శ్రీ రాజబహదూర్, శ్రీ టి. బి. విఠల్‌రావు ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. ఈ డ్రైడాక్ పని ఏప్రిల్‌తో మొదలయ్యే ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమవుతుందని కూడా ఆయన వెల్లడించారు.

కొత్తపన్నుల విషయమై ఏమీ చెప్పనని మొరార్జీ జవాబు

రాజ్యసభలో విమర్శలపట్ల మౌనం

న్యూఢిల్లీ, మార్చి 28: ప్రశ్నల విధింపు గురించిన విమర్శపై వ్యాఖ్యానించడానికి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు రాజ్యసభలో తమ అసమ్మతి వెలిబుచ్చారు. వచ్చేనెలలో ఎలాగో బడ్జెట్ వెల్లడి కానున్నది గనుక పన్ను ప్రతిపాదనలు అప్పుడే చేయవచ్చునని సూచించారు. "యథా స్థితి" బడ్జెట్టుపై చర్చకు సమాధానమిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"ఇప్పుడు నేనేం చెప్పినా, రకరకాల అర్థాలు తియ్యవచ్చు. అది చాలా ప్రమాదకరమైన పద్ధతి కూడాను. ప్రత్యక్ష పరోక్ష పన్నుల తీరు, స్వభావం గురించి చేయబడిన విమర్శలపై నేనిప్పుడేమీ మాట్లాడలేను. సభ్యులకు తగిన అవకాశం మళ్లీ వస్తుంది. అప్పుడు ప్రభుత్వం కూడా జవాబిచ్చే స్థితిలో వుంటుంది.

"ఆదనపు పన్నులు విధించే బదులు ప్రభుత్వ రంగంలోగల సంస్థలు గడించే లాభాలపై ఆధారపడవచ్చునని కోరడం పొరబాటు. తృతీయ ప్రణాళిక కాలంలో ప్రభుత్వరంగంలోని సంస్థల నుంచి రు 450 కోట్లు లభించే స్థితి గుర్తించే వున్నాం. అదిగాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రు 1710 కోట్లకు పన్నులు విధించుకున్నాయి"

"నోట్లు ముద్రించే విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా వున్నది. అందులో భద్రత అవసరం. ద్వితీయ ప్రణాళిక కాలంలో రు 1200 కోట్లకు పెరుగుతుంది. రు 1000 కోట్లకు మాత్రమే నోట్లు ముద్రించి సరిపెట్టగలిగాం. మొదటి రెండేళ్ళలో 2/3 కంటులు పైగా వినియోగించుకోవడం జరిగింది. క్రమంగా అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో పరిమితిని రు 1200 కోట్లకు పెంచారు. 1000 కోట్లకు తగ్గించాం."

"తృతీయ ప్రణాళిక కాలంలో రు 850 కోట్ల పరిమితి పెట్టారు. అది ధరల స్థిరత్వాన్ని కాపాడగలుగుతుంది. పెరుగుతే అంతకు మించి అప్పులు చేయించేందుకు పరిస్థితి లేకపోయేదు. అసలు నోట్లు ముద్రణే తగదన్న వాదన అంగీకరించలేను. అభివృద్ధి చెందే ఆర్థికవ్యవస్థలో ఇది తప్పుగా మిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"ఇప్పుడు నేనేం చెప్పినా, రకరకాల అర్థాలు తియ్యవచ్చు. అది చాలా ప్రమాదకరమైన పద్ధతి కూడాను. ప్రత్యక్ష పరోక్ష పన్నుల తీరు, స్వభావం గురించి చేయబడిన విమర్శలపై నేనిప్పుడేమీ మాట్లాడలేను. సభ్యులకు తగిన అవకాశం ఇస్తాం. అప్పుడు ప్రభుత్వం కూడా జవాబిచ్చే స్థితిలో వుంటుంది.

"ఆదనపు పన్నులు విధించే బదులు ప్రభుత్వ రంగంలోగల సంస్థలు గడించే లాభాలపై ఆధారపడవచ్చునని కోరడం పొరబాటు. తృతీయ ప్రణాళిక కాలంలో ప్రభుత్వరంగంలోని సంస్థల నుంచి రు 450 కోట్లు లభించే స్థితి గుర్తించే వున్నాం. అదిగాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రు 1710 కోట్లకు పన్నులు విధించుకున్నాయి"

"నోట్లు ముద్రించే విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా వున్నది. అందులో భద్రత అవసరం. ద్వితీయ ప్రణాళిక కాలంలో రు 1200 కోట్లకు పెంచుతుంది. రు 1000 కోట్లకు మాత్రమే నోట్లు ముద్రించి సరిపెట్టగలిగాం. మొదటి రెండేళ్ళలో 2/3 కంటులు పైగా వినియోగించుకోవడం జరిగింది. క్రమంగా అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో పరిమితిని రు 1200 కోట్లకు పెంచారు. 1000 కోట్లకు తగ్గించాం."

"తృతీయ ప్రణాళిక కాలంలో రు 850 కోట్ల పరిమితి పెట్టారు. అది ధరల స్థిరత్వాన్ని కాపాడగలుగుతుంది. పెరుగుతే అంతకు మించి అప్పులు చేయించేందుకు పరిస్థితి లేకపోయేదు. అసలు నోట్లు ముద్రణే తగదన్న వాదన అంగీకరించలేను. అభివృద్ధి చెందే ఆర్థికవ్యవస్థలో ఇది తప్పుగా."

రాయలసీమ ఝామనివారణ

(1 వ పేజీ తరువాయి)

పరిశ్రమలు మూలమిల్లులు చీరాల, సుంకిశల్లు, హైదరాబాద్‌లలో ఎక్కువ పెట్టుబడి పెట్టాము.

'50 టన్నుల కన్నా కాగితము ఉత్పత్తి యంత్రాలు కాకినాడలో అమరుస్తున్నాము. నిజాం చక్కెర ఫ్యాక్టరీలో జాలరుగవేల టన్నులవరకు ఉత్పత్తి పెరుగుతోంది. కొత్తగూడెములో 5,55 మిలియన్ టన్నులవరకు బొగ్గు ఉత్పత్తికి కేంద్రము సహాయం చేస్తుంది. 61-62 లో 25 లక్షల కేంద్రము సహాయం చేసింది. హైదరాబాద్ కెమికల్సు ఫెర్టిలైజర్స్‌కర్మాగారానికి ఇచ్చాము. యిప్పటేలు అపామోలుపరిశ్రమలు పెట్టడానికి తగు సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తున్నాము.

"పారిశ్రామిక వాడలు నెలకొల్పుతున్నాము మన రాష్ట్రములో పరిశ్రమల సంఖ్య పెరుగుతోంది.

కార్మిక సంక్షేమానికిగాని, పాంక్షిక సేవా కార్యాలకుగాని, నిరుద్యోగ నివారణకుగాని ఎక్కువ జరిగిపోవేగాని ఇది పొమ్యవాదవ్యవస్థ అవడానికి వీలులేదని ఒకరన్నమాట నిజము. పారిశ్రామిక సంబంధాల పండ్లలో కార్మికులకు ప్రతినిధులు వున్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను అమలుచేస్తున్నాము. 18 జనవరి నిల్లులో పరిశ్రమలలో నిర్ణయించిన వేతనాలు ఇస్తున్నారు. చక్కెర మిల్లులవారు నిర్ణయించిన వేతనాలనే చాలామంది అమలుచేస్తున్నారు. పాంక్షిక సంక్షేమ కేంద్రాలు మరో 12 ఏర్పాటు చేస్తున్నాము. పాంక్షిక సంక్షేమ నిధి ఏర్పాటు కు కొంతయి మూడిరి పని చేయడానికి ఒక ముసాయిదాబిల్లు సిద్ధముగా వుంది.

"చాలా కష్టమైనది నిరుద్యోగ సమస్య. ఇది అంత సులభముగా పరిష్కారమయ్యేది కాదు. రెండో ప్రణాళికలో అనుసరిస్తున్న ప్రకారము దీనిని పరిష్కారము చేసుకోలేదు.

శ్రీ సుందర్య : రెండో ప్రణాళిక మొదలుకొని అంతానికి నిరుద్యోగసమస్య పెరిగింది.

అధికమంత్రి: జనాభాతోపాటు పెరిగింది. కాని దాని పరిష్కారానికి మన యత్నము పెరిగింది. గత ఏడాదికన్నా ఈ ఏడాది 181% కేంద్రములలోను 30.6% రాష్ట్రములలోను పారిశ్రామిక సంస్థల క్రింద 197% ఉద్యోగాలు పెరిగాయి. ఇది క్రమంగా పరిష్కారము కావలసింది.

మూడవ ప్రణాళికలో 184 కోట్లు చిన్న నీటిపారుదలకు కేటాయించుకున్నాము. ఇంకా ఏడెనిమిది కోట్లు కేంద్రము ఇస్తామన్నారు. ఇది ఖర్చు చేస్తే ప్రతి ఏడూ 380 లక్షలు, 400 లక్షలు కేటాయించుకొని క్రమంగా వచ్చిస్తున్నాము.

"మూడో ప్రణాళిక మొదటి సీజను 48 కోట్లు ఖర్చుచేశాము. రెండో ఏడు 50 కోట్లు ఖర్చుచేస్తాము. వచ్చే మూడేళ్లలో 65 కోట్లు చొప్పున ఖర్చుచేయగలరా అని కొందరు అడుగుతున్నారు. 305 సు సమంగా భాగించుకొని ఖర్చు చేయగలము. చివరి సంవత్సరంలో ఎక్కువ ఖర్చుచేయగలము. రెండో ప్రణాళిక అనుభవము మనకు వుంది. 305-లో 200 కోట్లు కేంద్రము మనకు ఇస్తుంది. అది స్థిరమైన విషయం.

సహకార శాఖను సవరించేందుకు అక్టోబర్ - నవంబర్ సమావేశంలో ఒక బిల్లును తెస్తానని ఆర్థికమంత్రి చెప్పారు. సహకార శాఖ గూడా శ్రీ బ్రహ్మానందరెడ్డే మాస్తున్నారు.

ఇంతకుముందు జరిగిన చర్చలో కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుమ్ మొహియుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పన్ను లిచ్చుకు వేళ్లి గరిష్ట స్థాయి చేరుకుందన్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించినంతవరకు పన్నులు శిఖరాగ్రాన్ని అందుకున్నాయనీ కాబట్టి ఆదనపు పన్నులు యింకా ఎంతమాత్రం విధించరాదనీ ఆయన సూచించారు.

మద్యనిషేధాన్ని ప్రస్తావించి అది కేవలం బూటకమనీ, యీ నిషేధంవలన ప్రాంతాలలో కంటే ఉన్న ప్రాంతాల్లో సారా సులభంగా లభ్యమవుతుందని కాంగ్రెస్ సభ్యులే ఒప్పుకున్నారనీ తెలియజేశారు. కాబట్టి ప్రభుత్వం, యీ మద్యనిషేధాన్ని రద్దుచేసి ఆబకారీ ఎక్సైజు రెవెన్యూకు లోటును భర్తీ చేయటానికి వినియోగించాలన్నారు. దట్టం ద్వారా మద్యనిషేధాన్ని అమలు జరుపటానికి యత్నించే బదులు మద్యపానం యొక్క చెడుగులను గురించి ప్రభుత్వం ప్రజలకు తన్నే చెప్పాలని ప్రతిపక్ష నాయకుడు సూచించారు.

హెచ్చుపన్నుల రూపంలో ప్రజలు త్యాగంచేయాలి

శాసనపరిషత్ చర్చకు సమాధానంగా ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

జిల్లాపరిషత్తులలో శాసనసభ్యుల సభ్యత్వంపై త్వరలో ప్రభుత్వనిర్ణయం: సహకార చట్టం సవరణ

హైదరాబాదు, మార్చి 28 :

మూడవ ప్రణాళికాకాలంలో తలపెట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రజలు హెచ్చు పన్నులిచ్చి ఎక్కువ త్యాగాలు చేయటానికి సిద్ధంగా ఉండాలని ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తులో రాష్ట్ర తాత్కాలిక బడ్జెట్‌పై రెండు రోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ విజ్ఞప్తి చేశారు.

పన్నులభారం ఎలరిమీద పడాలి అనే విషయమై అభిప్రాయ భేదాలున్నప్పటికీ ప్రణాళిక కార్యక్రమాలకు కావలసిన ద్రవ్యాన్ని సేకరించేందుకు కొత్తపన్నులు వేయవలసిన అవసరాన్ని ఎవరూ కాదనలేదని మంత్రి మిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"ఇప్పుడు నేనేం చెప్పినా, రకరకాల అర్థాలు తియ్యవచ్చు. అది చాలా ప్రమాదకరమైన పద్ధతి కూడాను. ప్రత్యక్ష పరోక్ష పన్నుల తీరు, స్వభావం గురించి చేయబడిన విమర్శలపై నేనిప్పుడేమీ మాట్లాడలేను. సభ్యులకు తగిన అవకాశం ఇస్తాం. అప్పుడు ప్రభుత్వం కూడా జవాబిచ్చే స్థితిలో వుంటుంది.

"ఆదనపు పన్నులు విధించే బదులు ప్రభుత్వ రంగంలోగల సంస్థలు గడించే లాభాలపై ఆధారపడవచ్చునని కోరడం పొరబాటు. తృతీయ ప్రణాళిక కాలంలో ప్రభుత్వరంగంలోని సంస్థల నుంచి రు 450 కోట్లు లభించే స్థితి గుర్తించే వున్నాం. అదిగాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రు 1710 కోట్లకు పన్నులు విధించుకున్నాయి"

"నోట్లు ముద్రించే విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా వున్నది. అందులో భద్రత అవసరం. ద్వితీయ ప్రణాళిక కాలంలో రు 1200 కోట్లకు పెంచుతుంది. రు 1000 కోట్లకు మాత్రమే నోట్లు ముద్రించి సరిపెట్టగలిగాం. మొదటి రెండేళ్ళలో 2/3 కంటులు పైగా వినియోగించుకోవడం జరిగింది. క్రమంగా అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో పరిమితిని రు 1200 కోట్లకు పెంచారు. 1000 కోట్లకు తగ్గించాం."

"తృతీయ ప్రణాళిక కాలంలో రు 850 కోట్ల పరిమితి పెట్టారు. అది ధరల స్థిరత్వాన్ని కాపాడగలుగుతుంది. పెరుగుతే అంతకు మించి అప్పులు చేయించేందుకు పరిస్థితి లేకపోయేదు. అసలు నోట్లు ముద్రణే తగదన్న వాదన అంగీకరించలేను. అభివృద్ధి చెందే ఆర్థికవ్యవస్థలో ఇది తప్పుగా."

'మహాకవులు, వారి కవిత్వము అర్థమవడం సులభంకాదు'

అవ్యక్తమైనా హృదయాన్ని స్పందింపచేస్తే అదే నిండైనకవిత్వమని విశ్వనాథ వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 26 మానవుల్లో శారీరక, మానసిక వైవిధ్యాన్ను, భేదాలు ఎల్లా వున్నాయో కవిత్వము అనే ప్రపంచములో కూడా అంతే భేదాలు వున్నాయి ఆర్థిక శాస్త్రము గాని, గణిత శాస్త్రము గాని అందరికీ తెలుస్తున్నాయా? ఒక్క కవిత్వము మాత్రము అర్థము గావాలా? అని కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నిన్న రాత్రి ఆంధ్ర పౌరస్త్యతి పరిషత్ ఆవరణలో జరిగిన శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయ వజ్రోత్సవసభలో చెప్పారు. ప్రభుత్వ ఆస్థాన కవి శ్రీ శాస్త్రి కృష్ణాచార్యుల సభికు అధ్యక్షతి వహించారు.

భాషానిలయ అధ్యక్షులు శ్రీ కోటాటి వారాయణరావు స్వాగతము చెబుతూ వజ్రోత్సవ సంచికను ఆవిష్కరించవలసిందిగా శ్రీ తెన్నేటి విశ్వనాథము గారిని కోరారు.

శ్రీ విశ్వనాథము వజ్రోత్సవ సంచికను ఆవిష్కరిస్తూ శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం పేరుకు గ్రంథాలయమైనా, ఆంధ్ర సంస్కృతి వికాసానికి గాక స్వాతంత్ర్యముకోసం పడుపాటు పడిన వీరులకిది శేషందుగా వున్నదన్న విషయము సంతోషించదగినవారి అన్నారు. భాషలో అర్థము దాగివున్నట్లే సూతిన పుస్తకాలు కూడా భాషలోనే దాక్కుని వుంటాయని, ఆంధ్ర సంస్కృతి వికాసానికి ఇతోధికముగా ఈ సంస్థ పాటు పడుతుందని ఆశిస్తున్నామని అన్నారు. వజ్రోత్సవ సంచికను ముద్రించి గాయకులుచేసిన సంపాదకులను, చిత్రకారులను, ముద్రాపకులను అభినందించారు.

శ్రీ వాకరధి, గ్రంథాలయాలు పాహిత్యానికి పట్టకొమ్మలనీ, పాహిత్యము యొక్క స్వరూపాన్ని గూర్చి కూడా విజ్ఞులైన పండితులు కూడా అభిప్రాయ పడ్డారనీ, అట్టి వారందరికీ హృదయ పూర్వక స్వాగతము ఇస్తున్నామనీ చెప్పారు.

డాక్టరు దిడుగు సీతాపతి సంగీతము అపారమధురమనీ, పాహిత్యము తరచి చూచినకొద్దీ అద్భుతాపారమనీ చెప్పారు. కవిత్వములో తప్పులెన్నడమే కొంత మంది పనిగా పెట్టుకున్నారనీ, అర్థాటమైన పదాలన్ను కవిత్వముకన్న సులభమైన పదాలతో ఉన్న కవిత్వము అంటే తమకు ఇష్టమనీ అన్నారు. కేవలం అర్థతెలుగు పదాల కవిత్వము వినడానికి అర్థముగాదనీ, జాను తెనుగు వాడాలనీ చెప్పారు.

శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు సంగీతాన్ని దాని చెవిగలవాణ్ణే అవగతిస్తాడనీ, కావ్య పొమ్ములు పెట్టేవానిని కరించి నట్టే, కవి తాకవ్య అలంకారాలు పెట్టేవారికి ఆశీర్వదిస్తుంది అన్నారు. సర్వ భాషలకు తల్లి అయినటువంటి దేవభాషను, మన సంస్కృతిఅంతా నిండివున్న సంస్కృతాన్ని ఆంధ్రులు ఒక్కగా సభ్యరించి పిల్లలుగూడా తల్లులతో చిన్న చిన్న మాటలదగ్గరనుంచి సంస్కృతములోనే మాట్లాడగల్గినవాణ్ణే సరియైన సంస్కృతీ వికాసము జాతి లో కలుగుతుందని అన్నారు. సంస్కృతము రాని వారే ఆంధ్రభాష పరిగా అలవడదనీ, శ్రీకృష్ణదేవరాయలు సంస్కృతాంధ్ర భాషా పండితులను చక్కగా పోషించారనీ, అట్టివారి చేరిట వున్న ఈ భాషానిలయం వజ్రోత్సవము జరుపుకుంటున్నందుకు ఆనందిస్తున్నామనీ అన్నారు. తాము ఆస్థాన కవులైనా ఏమనులనుగాని, గురువులనుగాని కోరడటము లేదనీ, సంస్కృతములో బుడ్డి బుడ్డి పలుకులు పలికే బాల సరస్వతులు సదర్శించి జీవితాలను ధన్యము చేసుకోవాలి అని కాంక్షిస్తున్నామన్నారు.

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు మాట్లాడుతూ ఒక మధురమైన పాదము చెవిన పడినప్పుడు అది అవ్యక్తమైనా హృదయాన్ని ఎల్లా స్పందిస్తుందో, అర్థము కాకపోయినా ఒక్కనిక నిత్యము హృదయాన్ని స్పందింపచేస్తుందనీ అన్నారు. ఒక మహాపర్వతాన్ని దర్శించినప్పుడు గాని, ఒక మహానది ప్రక్కన నిలబడినప్పుడు గాని తాజ్ మహాల్ వంటి సుందర నిర్మాణాన్ని తిలకించినప్పుడు గాని, ఎటువంటి దివ్యమైన అనుభూతి పొందుతున్నామో, మధురమైన, నిండైన కవిత్వము హృదయాన్ని స్పందింపజేసి బ్రహ్మానందాన్ని కలుగచేస్తుందన్నారు. సులభమయిన పదాలు ఉపయోగించినంత మాత్రాన కవిత్వము అర్థమవుతుందంటే గాని అందరికీ అర్థము అయ్యేటట్టు కవిత్వము వ్రాయాలంటే గాని శాస్త్రము అంగీకరించలేదనీ సులభమైన పదాలే కలిగినటువంటి తిక్కన్నగారి పద్యాలు ఈనాటికీ అర్థము గాకుండా అన్వయకాఠిన్యము కలిగినవి చాలా ఉన్నాయన్నారు. మనుచరిత్రలో పెద్దన్నగారి పద్యాన్ని శ్రేష్ఠమైన పదాలుగలదా? నొక్కదాన్ని ఉదహరిస్తూ అది ఎంత మధురముగా వుందో చూడమన్నారు. ఇప్పుడు కవిత్వము ప్రపంచములో వర్ణద్వేషము, శాఖాద్వేషము, కవిసిద్ధాంతనీ, ఇది కోవిదీయమనీ అన్నారు.

కవిత్వమంటే ఇది అని కొందరు నిర్ణయిస్తున్నారనీ, కవిత్వ మిదమిత్థమని ఎవరూ నిర్ణయము చేయలేరనీ అన్నారు. సాహిత్యములో 'బ్లాక్ మార్కెట్' ప్రవేశపెట్టరాదనీ, పెడితే పెట్టినా ఇంకొకరికి విత్తాన్ని తిట్టడం న్యాయం కాదనీ అన్నారు. కాళిదాసు కావ్యాలు గాని, షేక్స్పియర్ కావ్యాలు గాని అందరూ ఇదివి అర్థము చేసుకోలేరనీ అందరికీ అర్థము కావాలంటే కాళిదాసు మహాకవి అనంతకోలము మీద అర్థమవుతాడనీ చెప్పారు. తాము ఒకరోజున ఓ స్నేహితుడు రమణ మహర్షి కథలు చెప్తూ వుంటే రమణీయముగా వింటూ వుండెనామనీ, ఆయన ఆకథ ఆపేటప్పటికి ఇంకా చెప్పమని తాము కోరామనీ శ్రీ విశ్వనాథ చెప్పారు. కల్యాణాత్మకమైన విష్ణుకథలు ఆనే పోతిన గారి పద్యాన్ని తమకు అయిదేళ్ళప్పుడు తమ తండ్రి చెప్పిన 62 ఏళ్ళకు గాని దానియొక్క నిజమైన అర్థము బోధపడలేదన్నారు. 'పరీక్షిత్తు మహారాజా పజ్జ బాధ ఇదేకాబోలు అనిపించింది!' అని వివరంగా కొత్తలుపుతూ వుండు. ఒకానొక భావము అర్థము కావాలంటే మనము బ్రతికి వుండగా అర్థముగాకపోవచ్చు. అది అర్థమయ్యేసరికి మనము బ్రతికి లేక పోవచ్చు."

ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం పాహితీ పూర్వభాగముడైన శ్రీహర్షుని శృంగార పైదర్భమునకు సాగులనను పాహితీ పమరాంగణ పూర్వభాగుడైన శ్రీ కృష్ణదేవరాయల ఆముక్తమాల్యద లోని ప్రాధాన్యమును గూర్చి విపులముగా వుపన్యసించారు.

డాక్టరు దివాకర్ల వెంకటావధాని కథా సంవిధానచక్రవర్తి శాచన సోమనాథుని హరివంశములోని అపూర్వ సన్నివేశాలను, అతని కవిత్వములో గల అసద్యశ్శిమైన నైపుణ్యాన్ని గూర్చి ఉపన్యసించారు.

తరువాత వినోద కార్యక్రమ ప్రదర్శనాంతరము రెండవనాడు వుత్సవాలు ముగిసినవి.



తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట శాసనసభ్యుడు శ్రీ మంతెన వెంకట సూర్య నుబ్బరాజు వీక్ ఫ్లాగ్‌గా నియమితులైనారు.

ప్రసాద్‌కు ఘనమైన వీడ్కోలు ఏర్పాట్లు

ఉపరాష్ట్రపతి అధ్వర్యాన సర్వపక్షసంఘ నియామకం

న్యూఢిల్లీ, మార్చి 27 : మే రెండవ వారంలో శ్రీ బాబూ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతి పదవిని విరమించనున్నారు ఆయనకు ఘనమైన వీడ్కోలును, కృతజ్ఞతా గౌరవంతో కూడిన ఉచిత సత్కారాలను చేయడానికి పక్షైక్యమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకుగాను శ్రీ రాధాకృష్ణన్ అధ్వర్యంలో అన్ని పార్టీల ప్రాతినిధ్యంగల ఒక సంఘం ఏర్పాటైంది. ఇందులోకి రమ్మని శ్రీ ఆశోక్ మెహతాకుకూడా ఆహ్వానిస్తారట. ఈ దిగువ ప్రాతినిధ్యమున్నది శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, వాజపాయ్, ఎన్. జి. రంగా, మసానీ. దీనికి కార్యదర్శి పార్లమెంటులో అందరికన్నా సీనియరీ సభ్యుడైన శ్రీ గోవిందదాసే. ఈ వీడ్కోలు సత్కార, సమ్మానసంబరం రాష్ట్రపతిలా మైదానంలో భారీ ఎత్తున ఏర్పాటుచేస్తారని తెలుస్తోంది.

నిరాయుధీకరణకు ఉత్తమ పథకం రూపొందవచ్చు

జెనీవానుండి వచ్చిన హోమ్ వెల్లడి: బెర్లిన్‌పై కూడా కొంత ముందుకు సాగినట్లు మాక్ వ్యాఖ్య

లండన్, మార్చి 28 :

జెనీవా మహాసభలో నిరాయుధీకరణసమస్యపై ఉత్తమ పథక మొకటి రూపొందవచ్చునని, దాని ఆధారంగా ఒడంబడిక కూడా సాధ్యంకావచ్చునని జెనీవానుంచి నిన్న నిక్కడకు విమానంలో తిరిగివచ్చిన బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ వెల్లడించారు.

ప్రధాని మాక్మిలన్ కామన్సుసభలో నిన్న ప్రశ్నలకు సమాధానమిస్తూ బెర్లిన్‌ను కలిపే విమాన మార్గాల వినియోగం విషయమై జెనీవా చర్చలలో కొంత అభివృద్ధి సాధించినట్లు వెల్లడించారు.

నిరాయుధీకరణపై 17 రాజ్యాలసమూహంలో తిరిగి చర్చలు ఆశాజనకంగా జరుగుతున్నవని, సభ్యుల వైఖరి, దృక్పథం మిక్కిలి సంతృప్తికరంగా వున్నదని లార్డ్‌హోమ్ విలేఖరులకు తెలియజేశారు.

బెర్లిన్ సమస్యపై సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోతో ఏక టాకిన చర్చలు జరుగుతున్నవని, ఇది చాలా విశేషమని చెప్పారు. ఇంతవరకు జరిగిన సంభాషణలను పరిశీలించడం అవసరమన్నారు.

నిరాయుధీకరణ చర్చల ఫలితంగా అధివాయక సమావేశం జరుగగలదని ఇప్పుడే చెప్పలేదన్నారు.

మాక్మిలన్ సంసిద్ధత

ప్రధాని శ్రీ మాక్మిలన్ నిన్న కామన్సుసభలో మాట్లాడుతూ ఫలితం వుండగల సూచనలు కన్పించే పక్షంలో అధివాయక సమావేశంలో పాలు గొనేందుకై జెనీవాకు బయలుదేరి యింకా సిద్ధంగా వున్నానని అన్నారు.

సభ్యుల ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ ఈ సందర్భంగా గత 18 వ తేదీన తాను చేసిన ప్రకటనకే అంటిపెట్టుకొని వుండగలనన్నారు.

అణ్వాయుధ పాటవ పరీక్ష నిషేధంపై ఒడంబడికకురించి ఆశలుపూర్తిగా వదులుకోలేదన్నారు. పరీక్షల తనిఖీపై ఎవ్విధమైన ఏర్పాటుకు రష్యా అంగీకరించక ఒప్పందమార్గాన్ని యింకా వరకు మూసివేసిందన్నారు. బెర్లిన్‌ను కలిపే విమానమార్గాలదిమయమైనటుకు కొంత అభివృద్ధి సాధించబడిందనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

సంపూర్ణ నిరాయుధీకరణ గ్రోమికో పునరుద్ఘాటన

జెనీవా, మార్చి 28 : నిన్న నిక్కడ నిరాయుధీకరణ మహాసభలో సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో మాట్లాడుతూ నిరాయుధీకరణ మార్గాలపైన, ఆశయాలపైన తమ శాశ్విత ప్రాయం వున్నప్పుడు, సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ లక్ష్యం చేరేందుకు సంప్రతింపులు కొనసాగవలసిన గతిపై ఆంగీకారం వున్నప్పుడు నిరాయుధీకరణ సంఘం ఇక వ్యవహారనిర్వహణకు, ఇదమిద్ధమైన చర్యలకు ఉపక్రమించవచ్చునని సోవియట్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదన్నారు.

ఆయుధ నిర్మాణంలో పోటీకి స్వస్తి: రస్క్ కోర్కె

ఇంతకుముందు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ మాట్లాడుతూ ఈ సమావేశంలోనే ఆయుధనిర్మాణంలో పోటీకి స్వస్తి చెప్పి గట్టి చర్యలు తీసుకున్నట్లయితే ప్రతినిధులు ప్రపంచానికి ఎంతో మేలు చేసినవారవుతారన్నారు. ఇది జరగనిపక్షంలో 1966 కల్లా విధ్వంసకశక్తి రెట్టింపుకావగలదని హెచ్చరించారు.

కొత్తగా మరికొన్ని దేశాలు అణ్వస్త్రాలుపొందే అవకాశాలను నిర్మూలించి ఆకస్మిక యుద్ధనివారణకు కూడా నిర్బంధాలు తీసుకోవాలని సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

"అమెరికాయే కనుక తిరిగి జాతీయరణంలో అణ్వాయుధ పాటవపరీక్షలకు ఉపక్రమిస్తే రష్యాకూడా అవ్విధమైన చర్యే తీసుకుని తన పరాధామిన్యవలసి వుంటుందని శ్రీ గ్రోమికో ఒక దేదియో ప్రసంగంలో హెచ్చరించారు.

రస్క్, గ్రోమికోలు జర్మనీ సమస్యపై ఎట్టి దాపరికాలేకుండా, ప్రయోజనకరమైన చర్చలు సాగించినట్లు నిన్న ఉదయం రష్యా, అమెరికాలు సంయుక్తంగా ఒక ప్రకటన చేసినవి.

రోదసిని శాంతి కార్యక్రమాలకే వినియోగించాలనే పోయి యి వ్యాలని కోరుతూ కెనెడానిన్న ఒకముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

రోదసీ పరిశోధనలకు సంబంధించిన ప్రయోగాల గురించి వ్యక్తిగతజ్ఞాన సమితి తాత్కాలిక ప్రభావ కార్యదర్శికి ముందుగా తెల్పవలెనని కూడా ఆ తీర్మానం అభ్యర్థించింది.

లార్డ్ హోమ్, శ్రీ రస్క్ ప్రసంగాన్ని బలపరుస్తూ వివిధ ప్రతిపాదనలలోని ముఖ్యాంశాలను చేర్చి "ఆదర్శ పథకం" తయారు చెయ్యదగునని కోరారు.

శ్రీ డీన్ రస్క్ నిన్న విమానంలో అమెరికాకు బయలుదేరి వెళ్ళారు. అధివాయక సమావేశ అవకాశాలు గురించి ఆయనకాని, లార్డ్ హోమ్‌కాని చర్చించలేదు.

జర్మనీ సమస్యపై ఇంతవరకు జరిగిన సంభాషణలను రస్క్, గ్రోమికోలు తమ తమ ప్రభుత్వాలకు నివేదించి అటుపిమ్మట తిరిగి సంభాషణలు కొనసాగిస్తారు.

బెర్లిన్ విషయమై కారం పదిరోజులపాటు (గ్రోమికో, శాంప్సన్‌లు (మాస్కోలోని అమెరికా రాయబారి) చర్చిస్తారు.

మంత్రివర్గంలో శ్రీ సంజీవయ్య చేరికపై పళ్లంరాజు రాజీ కృషి

ఏ పరిస్థితుల్లోనూ అల్లూరికి స్థానమివ్వరాదని శ్రీ సంజీవరెడ్డి నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 28 :

పూర్వ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య రాష్ట్రమంత్రివర్గంలో చేర నిరాకరించి సందువల్ల ఎర్పడిన ప్రతిష్టంభన సంజీవరెడ్డి ఢిల్లీవెళ్ళేవరకు అగకుండా ఈలోపలే పరిష్కారం కావాలనే కుతూహలంతో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, పశుగణాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ మల్లిపూడి పళ్లంరాజు ప్రభృతులు కృషిచేస్తున్నారు.

శ్రీ పళ్లంరాజు శ్రీ సంజీవయ్యను మంత్రివర్గంలో చేర్పించే విషయంలో ఒకవంక ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మరొకవంక పూర్వ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగార్లతో సమాలోచనలు చేస్తున్నారు.

శ్రీ సంజీవయ్య మంత్రివర్గములో చేరడానికి, అది గౌరవప్రదముగా జరగడానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సదా సంసిద్ధులేనని, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఒకప్పుడు మంత్రివర్గములోకి తీసుకోవాలని ఆలోచించినప్పటికీ కొన్ని కారణాలవల్ల ఏ పరిస్థితులలోను వారిని తమ మంత్రివర్గములోకి తీసుకోవలదని నిర్ణయించుక

అస్సాం-పాక్ సరిహద్దులు

అదనపు పోలీసు బలాల ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మార్చి 26 : అస్సాం రాష్ట్రంలోకి పాకిస్తాన్ పౌరులు దొంగతనంగా వచ్చి వేయటాన్ని అరికట్టేందుకు అస్సాం ప్రభుత్వం పాకిస్తాన్ సరిహద్దు వెంట పోలీసు బలాన్ని పటిష్టం చేసేందుకు ప్రతిపాదించిందని అందుకయ్యే ఖర్చును భరించవలసిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేసిందనీ జాతీయ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ బి. ఎన్ దాతార్ నేడు లోక్ సభలో చెప్పారు

శ్రీమతి ఇలా పాల్ చౌదరికి సమాధానమిస్తూ అస్సాం ప్రతిపాదన పరిశీలనలో వున్నదని శ్రీ దాతార్ చెప్పారు.

శ్రీమతి ఇలాపాల్ చౌదరి. అస్సాం సరిహద్దు జిల్లాలలో జనాభా రాష్ట్రంలోని యితర జిల్లాలలో కంటే రెండు మూడు రెట్లు పెరిగిన సంగతి ప్రభుత్వానికి తెలుసాని శ్రీ దాతార్ ఆ జిల్లాకు పాకిస్తానీలు దొంగతనంగా వచ్చేస్తున్న సంగతి నిజమే ఆ ప్రాంతం పారిశ్రామిక వంతమవడం లాంటి యితర కారణాలుకూడా వున్నవి.

అస్సాంలో 10 ఏండ్లలో ముస్లిం జనాభా 36.6 శాతము, హిందూ జనాభా 88.4 శాతము పెరిగినట్లు యిటీవలి జన గణన లెక్కలవల్ల తేలిందని మరో ప్రశ్నకు శ్రీ దాతార్ సమాధానమిచ్చారు.

జనాభా విపరీతంగా పెరగడాన్ని మార్చి అడుగగా, యితరరాష్ట్రాలలో కంటే అస్సాంలో జనాభా ఎక్కువ పెరగడానికి గల కారణాల విషయమై అస్సాంప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్నదని, అస్సాం ప్రభుత్వంతో ఈ విషయమై కేంద్రము సంప్రతిస్తున్నదని శ్రీ దాతార్ చెప్పారు.

కాశ్మీర్ చర్చలపట్ల పాక్ ద్వంద్వవైఖరి

ఢిల్లీ వర్గాల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 26 : కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ ముందిలో చర్చ కోరుతూ, యితరత్రా చర్చలను కోరుతూ వున్నంతకాలం భారత ప్రభుత్వం ఎలాంటి చర్యలకు సిద్ధంగా వుండబోదని భారత ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

అత్యంత ఉన్నతస్థాయిలో భారత ద్వంద్వవైఖరి చర్చలు కోరివున్నదిగాని పాకిస్తాన్ అటు ముందిలికోరినా, యిటు ప్రాంతపరిక చర్చలుకావాలి అని మరకలు పెట్టింది. కాని యిట్టి మరకలతోనాక సేరుగా సంభాషణలకు సంప్రదింపులకు వచ్చి యీ సమస్య పరిష్కరించు కోవాలని భారత అభిమతమైనట్లు స్పష్టంగా తెలుస్తున్నది.

భారతదేశం శాంతియుత పరిష్కారానికి ప్రయత్నించుతూ వుండగా పాకిస్తాన్ మండలికి పోయి కేవలం ప్రచారం చేయాలనే ధోరణి పనిలో విస్తున్నదనీ యీక్కడి అభిజ్ఞవర్గాల భావిస్తున్నారు.

మద్రాసులో ఆంధ్రమహిళా సభకు చెందిన (అడయార్ లోని) శిశువికలాంగుల కేంద్రాన్ని కెనడా సేవాసమాజానికి చెందిన డాక్టరు (మిస్) లోట్టాహిట్సి కిమివాన్ సందర్శించి నప్పటి ఫోటో ఈ కేంద్ర నిర్వాహకులు శ్రీ కె హనుమంతరావుగారు, కేంద్రం సంగతులు ఆమెకు వివరిస్తున్నారు

రైల్వేకు 257 కోట్ల కేటాయింపు బిల్లుకు లోక్ సభ ఆమోద

రైల్వే రేట్లు పెంచరాదని పలువురి సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 27 : రైల్వే వ్యయానికి రానున్న ఆర్థిక సంవత్సరంలో 257 కోట్ల రూపాయిలను కేటాయించే బిల్లును నేడు లోక్ సభ ఆమోదించింది. ఇది తాత్కాలిక కేటాయింపుల బిల్లు మాత్రమే. పూర్తి రైల్వే బడ్జెట్టును కొత్త పార్లమెంటు సమర్పించగలదు.

బొగ్గు రవాణా విషయంలో రైల్వే పాటవాన్ని రైల్వే ఉపమంత్రులైన శ్రీయుతులు పి సి వాన్ ఖాన్, రామస్వామి—యిరువురూ బలపరిచారు. చేనగల భారత తీర్చడమేగాక, అవసరమైన స్థాయి మరింతగా రైల్వే తన పాటవాన్ని పెంపొందించుకో గలదని శ్రీ పి సి వాన్ అన్నారు రవాణా పరిస్థితి సభ్యులు ఆందోళన చెందనంత విషమంగాలేదని ఆయన పేర్కొన్నారు.

సభ్యులు బొగ్గురవాణా విషయంలో ప్రతిబంధకాలను తక్షణం తొలగించాలని కోరారు ఉక్కు కర్మాగారానికి బొగ్గును అందించడంలో రైల్వేలు జాప్యం చేయలేదని శ్రీ ఖాన్ తీ పంద్రంలో చెప్పారు ప్రణాళికా సంఘ లక్ష్యాలను నెరవేర్చడానికి రైల్వే సామర్థ్యం గలదనీ, ముడిపదార్థాల రాత్తిడిని తగ్గించే అవసరం వున్నదని శ్రీ ఖాన్ చెప్పారు

ఎనుమతిచేసే సరకుల విషయంలో కొంత ముందరా యివ్వాలని మిండలియార్ సంఘం చేసిన సూచనలను రైల్వేలు అంగీకరించి, 47 వస్తువుల విషయంలో కొంత ముందరా యిస్తున్నామని ఉపమంత్రి తెలియజేశారు. మాంగనీసు ఖనిజంలోని అన్నిరకాలకు రవాణా 'రిలేటు' యిచ్చామని అది రైల్వేలకు ఒకకోటి రూపాయిల మేరకుపయోగం పరిణమించిందనీ ఆయన పేర్కొన్నారు

సరుకురవాణా రేట్లు, రైలుప్రయాణికులటిక్కెట్ల ధరలు పెంచవద్దంటారు కదా! మరి రైల్వేరవాణా సదుపాయాలు మరెలాగ పెరుగుతాయనుకుంటారని శ్రీ ఖాన్, సభ్యులు రైల్వేరేట్లను పెంచవద్దని పదేపదే కోరినవిషయం పేర్కొని బదులు చెప్పారు.

శ్రీ మహావీర్ త్యాగి (కాంగ్రెసు) మాట్లాడుతూ, రైల్వేలు విఫలమవడానికి దాని ఉద్యోగుల అవినీతికరమైన ప్రవర్తనలే కారణమనీ, యిందుకు కారణం వారి ప్రమోషన్లలో మాపబోతే అవకతవకలేనని పేర్కొన్నారు హోషియార్పూర్ సభ్యుడు శ్రీ బ్రిజ్ రాజ్ సింగ్ "అసలు యీ రవాణా ఎద్దడికి కారణం మంత్రుల మధ్య సామరస్యం లేకపోవటంచేతనే, కనీసం మూడో తరగతి ప్రయాణీకులకు కూచునే చోటు యివ్వాలని అన్నారు

టి బెటన్లకు విద్యాసౌకర్యాలు

శ్రీ మాలితో దలైలామా చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 26. టిబెటీ నాయకుడు, శ్రీ దలైలామా యిచ్చటకి రాగానే కేంద్ర విద్యామంత్రి, డా కె ఎల్ శ్రీ మాలిని కలుసుకుని వారితో భారతదేశంలోటిబెట్ విద్యార్థుల విద్యాభ్యాస విషయమై కొన్ని పథకాల గూర్చి చర్చించారు

టిబెటీ విద్యార్థులకు సముచిత విద్యాభ్యాసావకాశాలు కలించటానికి భారతప్రభుత్వం శక్త్యానుసారం సకల విధుపాయాలు చేస్తుందని డా. శ్రీ మాలి వారికి హామీనిచ్చినట్లు తెలుస్తున్నది

నేడు వారిని ప్రఖ్యాత అమెరికన్ రచయిత్రి శ్రీమతి పెరల్ ఎస్. బక్ కలుసుకున్నారు వారిద్దరు కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

నేటి మధ్యాహ్నం వారు రాష్ట్రపతి, డా రాజేంద్రప్రసాద్ ను కలుసుకున్నారు. అంతకుముందు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకుని గంటసేపు చర్చించారు.

భారత్‌ను విడిచిపెట్టి వెళ్ళాలని తాను వుద్దేశించటం లేదని వారు పత్రికా ప్రతినిధులకు చెప్పడిచేశారు.

మైసూర్ లోని టిబెట్ శరణార్థుల సుడారాలసూర్పీ నునిభావిస్తున్నారో తెల్పమని ఒకగా ప్రశ్నించగా వారు అవి చాలా పదుపాయంగా వున్నాయని తెల్పారు. అయినప్పటికీ వాటినింకా అభివృద్ధిపరిస్తే తమ సంతోషమయినదని డిస్తుందని వారు చెప్పారు.

రాష్ట్రవార్తలు

కడప పురపాలక సంఘం ఆదాయ

ఉపసంఘసభ్యుని సూచనలు

కడప, మార్చి 17. కడప పురపాలక సంఘసభ్యులు తీసేందడానికిగల కారణాలను తెలుసుకొనడానికి, పురపాలక సంఘం ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచదగు మార్గాలను సూచించడానికి పురపాలక సంఘం నియమించిన ఉపసంఘం సభ్యుడు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి ఆర్. గోపాలకృష్ణ మొన్నటి చైర్మన్‌కు సమర్పించిన నివేదికలో కొత్త పన్నులు వగైరాలు విధించడాన్ని వ్యతిరేకించారు

పురపాలక సంఘం ఆర్థిక స్థితి మెరుగుపరచడానికి ఆదాయ తగ్గ నివేదికలో చేసిన అనేక ప్రతిపాదనలలో ఈ క్రిందివి కూడా వున్నాయి. (1) పురపాలకసంఘం హద్దులను పెంచడం, (2) పన్నులు వసూలుకాకుండా పన్నుగమైన మార్పులు, (3) రెండు పురపాలక సంఘం ఉన్నతి పాఠశాలలను ఒక్కటిగా చేర్చి, ఉర్దూ విద్యాబోధనకు నిర్మితమైన ఏర్పాటు చేయడం, (4) లైసెన్సుఫీజుల వసూళ్లు, వ్యాపారపు లైసెన్సులు మదింపుపద్ధతి దర్యాప్తు, (5) సంతలు, పండుగలు నిర్వహణ, (6) ఇంకా కొంత దర్యాప్తుకు, బడ్జెట్టు అంచనాల తయారీకి బడ్జెట్టు కమిటీ నియామకం.

చిలకల పూడిలో ఆపరేషన్ థియేటరు

బందరు మార్చి 22. ఆధునిక పద్ధతిలో చిలకలపూడిలో నిర్మించబడిన ఆపరేషన్ థియేటరుకు గత 16 వ తేదీన ఆంధ్రప్రదేశ్ కాపునాడుమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి ఎస్ రాజా ప్రారంభోత్సవం చేశారు

కొందరు పేదలకు ఉచిత వైద్యసహాయం చేస్తున్న డా॥ పెనుమర్తి వెంకట రామరాజు సేవను ప్రశంసించారు. ఆపరేషన్ థియేటరు డా॥ రామరాజు ప్రైవేటు హాస్పిటల్‌కు సంబంధించినది అంతకుముందు డా॥ రామరాజు స్వాగతం చెప్పారు డా॥ కె కె రావు ప్రసంగానంతరం శ్రీ పి కృష్ణమూర్తి వందన సమర్పణచేశారు

హిందీనాటక ప్రదర్శనం

చిత్తూరు, మార్చి 28 చిత్తూరు హిందీ ప్రేమిమండలి ఆహ్వానంపై దక్షిణ భారత హిందీ ప్రచారసభ లలితకళా శాఖవారు యిటీవల స్థానిక పరిషత్ బహుళార్థసాధకాల నాటక మందిరంలో "రాణిమల్లమ్మ" అను హిందీ నాటకమును ప్రదర్శించారు జిల్లా కలెక్టరు శ్రీ బి. కె రావు అధ్యక్షతన ఈ నాటక ప్రదర్శనను శ్రీ ఆర్ బి. రామకృష్ణరాజు ప్రారంభించారు.

శ్రీ డి శ్రీనివాస అయ్యంగారి స్వాగతంచెప్పారు దక్షిణభారత్ లో హిందీ ప్రచారానికి కేంద్రప్రభుత్వంయిచ్చిన సలహా సమన్వరించి హిందీ ప్రచారసభ లలితకళాశాఖవారు హిందీ నాటక ప్రదర్శనములు ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీ కొత్తూరు రాధాకృష్ణమూర్తి మృతి

విజయవాడ, మార్చి 28. విజయవాడ జ్యూయలర్స్, బులియన్ మర్చంట్సు సంఘం కార్యదర్శి శ్రీ కొత్తూరు రాధాకృష్ణమూర్తి గుండె జబ్బుతో మృతిచెందారు. భార్య, ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు వున్నారు 19 సంవత్సరాలుగా వీరు బంగారు వర్తకుల సంఘానికి సేవచేస్తున్నారు.

శ్రీ వేణికిటరత్నం మృతి

తెనాలి, మార్చి 28: అనంతవరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ దొప్పలపూడి వెంకటరత్నం స్వగ్రామంలో మృతి చెందారు వయస్సు 45. తాలూకా రైతు ప్రముఖులుగా ప్రసిద్ధి చెందారు జిల్లాపరిషత్తుస్కూలు నిర్మాణంలో వితరణశాలిగా పేరుపొందారు. (స్వ.ని)





బిన్నీవారి డ్రిల్లు అందరూ ధరిస్తారు

మేలురకం వత్తితో తయారయిన బిన్నీవారి డ్రిల్లులు చాలా కాలం మన్నుతాయి. ఎప్పుడూ అందంగా కనబడతాయి. అవి తెలుపులోనూ, రంగుల్లోను, కాకిలోనూ లభిస్తాయి.

మీకు కావలసినన్ని బిన్నీవారి గుడ్డలను కంట్రోలు ధరలతో ఈ సైనుబోర్డు గల బిన్నీ వ్యాపారస్థులవద్దనే కొనండి.

QUALITY FABRICS
BENNY & CO. MADRAS LTD.

BICKINGHAM & KARNATAKA COMPANY LIMITED
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి కా॥

JWT-BC-D 1734

బొగ్గుకు బదులు పెట్రోలియం పదార్థాల వాడకం

ఇండియన్ ఆయిల్ కంపెనీ పథకం

దేశంలో బొగ్గు పరిశుద్ధి కేంద్రాలు

మూడవ ప్రణాళికలో ఆరు నెలకొల్పడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 26 మూడవ ప్రణాళికలో ఆరు బొగ్గు పరిశుద్ధి కేంద్రాలను దేశంలో నెలకొల్పడానికి జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ తలపెట్టిందని కేంద్ర ఉక్కు, గనులు, ఇంధన శాఖా మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్ సభలో చెప్పారు

ప్రభుత్వరంగంలోని బొగ్గు పరిశుద్ధి కేంద్రాలలో ఇంతవరకు జరిగిన అభివృద్ధిని గురించి సభ్యులకు సమాచార పత్రాలను అందజేస్తూ కతారా, పవాంగ్, చల్కారి, రామగడ్, సుబాండి, ఝరిమి మున్నగుచోట్ల ఈ కేంద్రాలను నెలకొల్పనున్నట్లు తెలిపారు కవన్ పురాలో మిశ్రమ బొగ్గు పరిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు

పరిశుద్ధం చేయబడిన బొగ్గు ఉత్పత్తి ప్రస్తుతం సంవత్సరానికి 4 మిలియన్ టన్నులు వున్నది మూడవ ప్రణాళికాంతానికి సంవత్సరానికి 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి కాగలదని అంచనా.

కలకత్తా, మార్చి 26: దేశంలోని వివిధ పరిశ్రమలకు ఇంధనంగా బొగ్గుకు బదులు పెట్రోలియం పదార్థాలను సరఫరాచేసి వాటిని బాగా వినియోగించేట్లు ఒక పథకం రూపొందించాలని ప్రభుత్వ అధ్యక్షుడైన ఇండియన్ ఆయిల్ కంపెనీ పయత్నిస్తున్నదని ఒక ప్రకటన వెలువడింది

అస్సాం, పశ్చిమ బెంగాల్‌లలో విశేషంగావున్న లేయాకు పరిశ్రమలో దీనివాడకం పెంచడం దీని తక్షణ లక్ష్యం. ఏటా ఈ పరిశ్రమకు 185 వేల టన్నుల మేలురకం బొగ్గు అవసరమవుతూ వుంటుంది. ఈ బొగ్గును ఇతర పారిశ్రామిక అవసరాలకు మళ్ళించవచ్చు. సుశ్యాతి చమురుశుద్ధి కర్మాగారం ఏటా 118 వేల టన్నుల ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తుందని భావిస్తున్నారు ఇదిగాక ఇతర పదార్థాలు కూడా ఉత్పత్తి అవుతాయి ఈ 118 వేలల్లో 80 వేల టన్నులు ఏటా లేయాకు పరిశ్రమకు లభిస్తుంది. దిగ్బోయి శుద్ధి కర్మాగారంనుంచి లభించే ఇంధనాన్ని ఎనుక అస్సాం లేయాకు తోటలు అప్పుడే వాడుతున్నవి.

బొగ్గు ఉత్పత్తి రవాణా సమస్య

పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 26. దేశంలో బొగ్గు ఉత్పత్తిని అధికంచేసి, సకాలంలో వినియోగదారులకు సరఫరాచేసే సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ప్రణాళికా లక్ష్యాలను అందుకోవటం సాధ్యంకాదని భారత వాణిజ్యమండలుల సమాఖ్య నేడు అభిప్రాయపడింది

బొగ్గు విషయంలో సంక్లిష్ట పరిస్థితి ఏర్పడటానికి కారణమైన విద్యుచ్ఛక్తి కొరత, రవాణా సౌకర్యాల కొరత ఎడల సమాఖ్య తీవ్రాందోళనను వెల్లడించింది

బొగ్గుఉత్పత్తి రవాణాల విషయంలో సమాఖ్య నేడోక తీర్మానాన్ని ఆమోదించింది మూడురోజులపాటు జరిగిన వార్షిక సమావేశం నేడు సమాప్తమైంది

ప్రస్తుత ఉపాధ్యక్షుడు శ్రీ యాన్స్ ప్రసాద్ జైన్ రానున్న సంవత్సరానికి అధ్యక్షులుగా ఎన్నికైనారు.

పదవీ విరమణ చేస్తున్న ప్రస్తుతాధ్యక్షుడు శ్రీ కరంచంద్ థాపర్‌ను అభినందిస్తూ సమాఖ్య తీర్మానించింది.

బొగ్గుఉత్పత్తి, పంపిణీలవిషయంలో తీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ బాబూభాయ్ చినాయ్ బొగ్గుసమస్యను వెంటనే పరిష్కరించకుంటే, త్వరలో అత్యంత క్లిష్టపరిస్థితివిర్పడగలదన్నారు ఇందువల్ల పారిశ్రామిక విస్తరణ, ఉత్పత్తులు దెబ్బతినగల వన్నారు.

బొగ్గు ధరలను తగినంత లాభదాయకంగా పెంచాలని, వ్యాపారరంగంలో ఉత్పత్తి అంచనాలను నిర్ణయించేటప్పుడు ఆదర్శాలు అడ్డురాకూడదనీ అన్నారు.

బొగ్గు రవాణాకు రైల్వేల వాహనశక్తిని, వ్యాగనులనూ, తదితర రవాణా మార్గాలనూ అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad 5703.



కిలోలలో కొనండి

1962 ఏప్రిల్ 1వ తేదీనుండి మెట్రిక్ తూనికలను విధిగా ఉపయోగించాలి
పాత తూనికలను ఉపయోగించడం చట్ట విరుద్ధముగా పరిగణింపబడుతుంది.

సేరు ధర వయాపైనల నుండి కిలోగ్రాము ధర (సేరునుండి కిలోగ్రాముకు)	వ పై/సేరు	వ పై/కి.గ్రా	వ పై/సేరు	వ పై/కి.గ్రా	వ పై/సేరు	వ.పై/కి.గ్రా	వ పై/సేరు	వ.పై/కి.గ్రా	వ పై/సేరు	వ పై/కి.గ్రా
	1	1	21	23	41	44	61	65	81	87
	2	2	22	24	42	45	62	66	82	88
	3	3	23	25	43	46	63	68	83	89
	4	4	24	26	44	47	64	69	84	90
	5	5	25	27	45	48	65	70	85	91
	6	6	26	28	46	49	66	71	86	92
	7	8	27	29	47	50	67	72	87	93
	8	9	28	30	48	51	68	73	88	94
	9	10	29	31	49	53	69	74	89	95
	10	11	30	32	50	54	70	75	90	96
	11	12	31	33	51	55	71	76	91	98
	12	13	32	34	52	56	72	77	92	99
	13	14	33	35	53	57	73	78	93	100
	14	15	34	36	54	58	74	79	94	101
	15	16	35	38	55	59	75	80	95	102
	16	17	36	39	56	60	76	81	96	103
	17	18	37	40	57	61	77	83	97	104
	18	19	38	41	58	62	78	84	98	105
	19	20	39	42	59	63	79	85	99	106
	20	21	40	43	60	64	80	86	100	107

సేరు ధర రూపాయల నుండి కిలోగ్రాము ధర రూపాయలలో	రూ/సేరు	రూ/కి గ్రా	రూ/సేరు	రూ/కి గ్రా	రూ/సేరు	రూ/కి గ్రా	రూ/సేరు	రూ/కి గ్రా	రూ/సేరు	రూ/కి.గ్రా
	1	1 07	11	11 79	21	22 51	31	33 22	41	43 94
	2	2 14	12	12 86	22	23 58	32	34 29	42	45 01
	3	3 22	13	13 93	23	24 65	33	35 37	43	46 08
	4	4 29	14	15 00	24	25 72	34	36 44	44	47 15
	5	5 36	15	16 08	25	26 79	35	37 51	45	48 23
	6	6 43	16	17 15	26	27 86	36	38 58	46	49 30
	7	7 50	17	18 22	27	28 94	37	39 65	47	50 37
	8	8 57	18	19 29	28	30 01	38	40 72	48	51 44
	9	9 65	19	20 36	29	31 08	39	41 80	49	52 51
	10	10·72	20	21 43	30	32 15	40	42 87	50	53 58

1 కిలోగ్రాం (1000 గ్రాములు)= 86 తులాలు

భారత ప్రభుత్వమువే జారీచేయబడినది

అక్షరాలు కత్తిరించి తుద్రవరచుకోండి